గణనాధునికి వెండి ఆభరణాలు విరాళం

కాణిపాకం, మార్చి 7 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారికి ఓ భక్తుడు శనివారం సుమారు 3.50 లక్షలు రూపాయలు విలువ గల వెండి ఆభరణాలను విరాళంగా అందజేశారు. బెంగుళూరుకు చెందిన కిషోర్‌కుమార్ అనే భక్తుడు 3.50 లక్షల రూపాయల వ్యయంతో సుమారు 700 గ్రాముల వెండితో స్వామివారికి ప్రత్యేకంగా తయారు చేయించిన తొండము, హస్తములను విరాళంగా అందజేశారు. దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. స్వామివారి ప్రత్యేకదర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

టిటిడిలో కొనుగోళ్ళులో గోల్‌మాల్‌కు తావులేదు

-పూర్తిపారదర్శకతపై అదనపు ఈఓ వెంకయ్యచౌదరి

తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి: టిటిడికి అవసరమైన వస్తువుల కొనుగోలు ప్రక్రియను ఇకపై మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ ప్రోక్యూర్‌మెంట్, టెండర్ పోర్టల్ అమలవుతుందని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన అదనపు ఎఫ్ఎసిఎఓ రవి ప్రసాదు, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ వెంకట రమణ, టీటీడీ ప్రోక్యూర్ మెంట్ జీఎం పద్మావతి, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి సమావేశం నిర్వహించారు. ఈ పోర్టల్ ద్వారా కొనుగోలు ,టెండర్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు పలు ఆధునిక సదుపాయాలపై వివరించారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు తావుండదన్నారు.

ఎస్సీ, ఎస్టీలు సంక్షేమ పథకాలు

సద్వినియోగం

- పటిష్టంగా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం
- వారం రోజుల్లో గుడిపాల రాయలచెరువు ఎస్టీ కాలనీ వాసులకు మంచినీటి సౌకర్యం
- కోడిగుంట ఎస్సీ కాలనీ స్మశాన వాటిక క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారం
- డివిఎంసి సభ్యులకు ఏప్రిల్ నుండి రూ.10 వేలు గౌరవ వేతనం
- ఎంపీ దగ్గుమళ్ళ, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడీలు

చిత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త:
ఎస్సీ, ఎస్టీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యలపై అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, వారికి సంబంధించిన ప్రతి సమస్యకు సత్వర పరిష్కారం చూపాలన్నారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సమీక్షా సమావేశానికి అధికారులందరు సమగ్ర నివేదికలతో హాజరుకావాలన్నారు. దీర్ఘకాలిక సమస్యలకు సత్వర పరిష్కారం చూపి అధికారులు చిత్తశుద్ధితో తమ కర్తవ్యంను నిర్వర్తించి నిరుపేదలకు అండగా నిలవాలన్నారు. అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో చర్చకు వచ్చిన ప్రతి అంశంను త్వరితంగా పరిష్కరించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చిత్తూరు కోడిగుంట హరిజనవాడ గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వారం రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఎంపీ ఆదేశించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఆరు నెలల కాలంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు సుమారు రూ.62 లక్షలు అందజేయాల్సి వుందన్నారు. నిధుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని సమావేశం దృష్టికి కలెక్టర్ తీసుకువచ్చారు. పెండింగ్‌లో వున్న అట్రాసిటీ కేసులు త్వరితంగా పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని అధికారులను కోరారు. డివిఎంసి సభ్యులకు ఏప్రిల్ 1వ తేదీ నుండి ఒకొక్కరికి గౌరవ వేతనం రూ.10 వేలు మంజూరుకు ఆమోదించినట్లు కలెక్టర్ తెలిపారు. గుడిపాల మండలం రాయల చెరువు ఎస్టీ కాలనీకి వారం రోజుల్లోపు మంచినీటి సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో అన్ని చౌకదుకాణాలను ఆర్డీఓలు కచ్చితంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని వివిధ సంక్షేమ హాస్టళ్ళలో మౌళిక వసతుల కల్పన పూర్తి చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి రూ.4.5 కోట్లు బకాయిలను ప్రభుత్వం చెల్లించాల్సి వుందన్నారు. ఎంపీ చొరవ తీసుకుని ఈ నిధులను మంజూరు చేయించాలన్నారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి సబ్ డివిజన్లలో గత సెప్టెంబర్ నెల నుండి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు 22 ఎస్సీ, ఎస్టీ కేసులు ఇన్విస్టిగేషన్ చేసి 20 మంది బాధితులకు రూ.39.25 లక్షలను కలెక్టర్ అనుమతితో జిల్లా సాంఘీక సంక్షేమశాఖ ద్వారా బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పటిష్టంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, ఇన్‌ఛార్జీ సాంఘీక సంక్షేమశాఖ డిడి రెబన్ బాషా, పలమనేరు ఆర్డీఓ భవానీ, నగిరి ఆర్డీఓ అనుపమ, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగిరి డిఎస్పీలు, డివిఎంసి సభ్యులు బి.మునీంద్రనాయక్, వి.రాజ్‌కుమార్, టి.వరలక్ష్మీ, జివి రమణ, ఎం.శేషాద్రి, కె.శంకర్, ఎస్.మునస్వామి, రఘురాం, ఎస్.రవి, ఎ కుమార్, సారధి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు విద్యే కీలకం

పర్యావరణ పరిరక్షణ రంగాల్లో పరిశోధనలను ప్రోత్సహించాలి
-పద్మావతి వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ నజీర్

యూనివర్సిటీ(తిరుపతి),మార్చి 7ప్రభాతవార్త:
విశ్వ విద్యాలయాలు పర్యావరణ పరిరక్షణ రంగాల్లో పరిశోధనలను ప్రోత్సహించాలని రాష్ట్ర గవర్నర్,ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ సూచించారు. మహిళా సాధికారతకు విద్యే కీలకమని, విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో 22వ స్నాతకోత్సవం శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఛాన్సలర్ హోదాలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్‌నజీర్ మాట్లాడుతూ డిగ్రీలు, పతకాలు అందుకుంటున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారి విజయాల వెనుక కుటుంబ సభ్యులు ,గురువుల మద్దతు కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు అడుగుపెడుతున్న ప్రపంచం అవకాశాలతో నిండి ఉన్నప్పటికీ బాధ్యతలు, సవాళ్లు కూడా ఉన్నాయని, ఇక్కడ పొందిన విద్య వారికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. మహిళా సాధికారతకు విద్య అత్యంత కీలకమని గవర్నర్ పేర్కొన్నారు. విద్యావంతులైన మహిళలు కుటుంబాలను బలోపేతం చేయడంతో పాటు సమాజం మరియు ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ మాట్లాడుతూ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందేందుకు కట్టుబడి ఉందన్నారు. పట్టభద్రులు తమ విద్యతో సమాజానికి సేవ చేయాలని, దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షి ంచారు.

విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం దాదాపు 100 పరిశోధన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని, అధ్యాపకులు మరియు పరిశోధకులు 1000కు పైగా పరిశోధన పత్రాలను ప్రచురించగా, వాటికి 13,000కు పైగా సైటేషన్లు లభించాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు, మహిళా సంఘాలు మరియు యువతతో కలిసి పర్యావరణ అవగాహన, ఆరోగ్యం, డిజిటల్ లిటరసీ, సహజ వ్యవసాయం, మహిళా సాధికారత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్నాతకోత్సవంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ,డాక్టరల్ కోర్సులకు మొత్తం 2,591 మంది విద్యార్థినులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా డిగ్రీలు ప్రదానం చేశారు. వీరిలో 121 మంది పరిశోధకులకు పీహెచ్‌డీ పట్టాలు అందజేశారు. ప్రతిభ కనబరిచిన 99 మంది విద్యార్థినులకు బంగారు పతకాలు,ఇద్దరికి సిల్వర్ మెడల్స్ తో పాటు పలు బుక్ , నగదు బహుమతులు అందజేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ నజీర్‌ను, డిఆర్డీఓ విశ్రాంత శాస్త్రవేత్తలను ఉపకులపతి ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఉష శాలువా కప్పి మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హా, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య, స్థానిక ఎం ఎల్ ఏ శ్రీనివాసులు, యూనివర్సిటీ విసి ఉమా వెన్నం, రిజిస్ట్రార్ ఆర్ ఉష, డీన్ లు ప్రొఫెసర్ అనురాధ, ప్రొఫెసర్ వాణి, రాష్ట్ర క్లీన్ గ్రీన్, బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, ప్రొఫెసర్లు,

ఆటిజం సమస్యపై మంత్రి లోకేష్ చొరవ ప్రశంసనీయం :కంచర్ల

కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త
పిల్లల మెదడుపై ప్రభావం చూపి వారి ఎదుగుదలకు అవరోధంగా మారుతున్న ఆటిజం సమస్యపై పోరాడేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేయడం ప్రశంసనీయమని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారి ఈ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర సలహాదారుల కమిటీ సభ్యులుగా తనతో పాటు ఎమ్మెల్యేలు విజయ్‌కుమార్, పార్థసారథి, పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, కాకర్ల సురేష్‌లు ఉన్నారన్నారు. శనివారం తమ బృందం మంగళగిరి మండలం చినకాకానిలో ఉన్న ఆటిజం సపోర్ట్ సెంటర్‌ను సందర్శించి అక్కడ విద్యార్థుల తల్లిదం డ్రులతో మాట్లాడినట్లు తెలిపారు. ఆటిజ ం సమస్యను గుర్తించి దానికి తగిన పరిష్కారాల కోసం ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసిందన్నారు. ప్రతి బిడ్డను వ్యక్తిగతంగా పరిశీలించి వారి సమస్య పరిష్కారంకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆశ, అంగన్‌వాడీ వర్కర్లకు ఇందుకై ప్రత్యేక శిక్షణ ఇచ్చి గ్రామ స్థాయిలోనే ఆటిజ ం లక్షణాలు గుర్తించేలా పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమం దేశంలో ఓ అద్భుతమైన నమూనాగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

మానవ అక్రమరవాణాలో మహిళలు,చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలి

తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:

మానవ అక్రమరవాణా విషయంలో మహిళలు చిన్న పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని, బంధిత శ్రమను ఎవరు గుర్తించినా సబ్ డివిజన్ మెజిస్ట్రేట్‌కి తెలియజేయాలని సూ ంచారు. తిరుపతిలోని ఓ హోటల్‌లో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూట్లతో ఒక రోజు సదస్సు జరిగింది. తిరుపతి ఐదవ అదనపు జిల్లా జడ్జి జస్టీస్ రామ గోపాల్, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ భైరా రామకోటేశ్వరావు,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకం

జాయింట్ కలెక్టర్ గోవింద రావు

తిరుపతి కలెక్టరేట్, మార్చి 7 ప్రభాతవార్త

స్థానిక జిల్లా సచివాలయంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిఆర్వో నరసింహులు, కలెక్టరేట్ మహిళా ఉద్యోగులతో కలిసి మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గతంలో మహిళలపై వివక్షలు ఉండేవని, కానీ ప్రస్తుతం మహిళలు ఉపాధి, ఉద్యోగాలు, రాజకీయాలు, శాస్త్ర సాంకేతిక రంగాలు వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుకుం టున్నారని అన్నారు. రాష్ట్రపతి స్థాయి పదవులు నుండి అంతరిక్ష రంగం వరకు మహిళలు తమ సత్తా నిరూపిస్తున్నారని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, సృష్టికి మూలం స్త్రీ అని పేర్కొన్నారు.

ఆపరేషన్ వజ్రప్రహార్

చిత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త:
ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు, తిరుపతి, జిల్లా వ్యాప్తంగా పోలీసులు శనివారం తెల్లవారుజాము భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. చిత్తూరు జిల్లాలోని 30 పోలీస్ స్టేషన్ల పరిధిలో డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు, పోలీసు సిబ్బంది ప్రజల భద్రత, రక్షణ ప్రధాన లక్ష్యంగా నేరాలు, మాదకద్రవ్యాల కట్టడి, అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడానికి ఈ కార్డెన్ అండ్ సెర్చ్ చేపట్టారు. అలాగే కొన్ని ముఖ్యమైన ప్రదేశాలు, అటవీ ప్రాంతాలు అధికంగా వున్న ప్రదేశాల్లో నింగి నుండి నిఘా వుంచి డ్రోన్ సహాయంతో

చిత్తూరు, తిరుపతి జిల్లాల వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్

కార్డన్ అండ్ సెర్చ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అనుమానస్పద వ్యక్తుల తనిఖీ, వాహనాల పరిశీలన, నేరస్తుల కదలికపై పర్యవేక్షణ, అక్రమ రవాణా నిరోధక చర్యలను చేపట్టారు. పోలీసులు చేపట్టిక కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో జిడినెల్లూరు మండలం వీరకనెల్లూరు హరిజనవాడ వద్ద 5 లీటర్ల నాటుసారాతో పాటు వంద గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సరైన పత్రాలు లేని ఐదు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

తిరుపతి రైల్వేస్టేషన్‌లో ...

తిరుపతి,మార్చి 7ప్రభాతవార్త:
ప్రసిద్ధ యాత్రాస్థలం, పుణ్యక్షేతం తిరుపతి రైల్వేస్టేషన్‌లో శనివారం సాయంత్రం ప్రభుత్వ రైల్వే పోలీసులు "ఆపరేషన్ వజ్రప్రహార్"నిర్వహించారు.డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ సూచనలతో జిఆర్‌పి సిఐ వరప్రసాద్, ఆర్‌పిఎఫ్ సిఐ సందీప్‌కుమార్ పర్యవేక్షణలో తిరుపతి రైల్వే పోలీస్ పరిధిలో తనిఖీలు చేశారు. రైల్వే ప్లాట్‌ఫారాలు, వెయిటింగ్ హాల్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, పార్సెల్ కార్యాలయాలు, పార్కింగ్ ప్రాంతాలు ,రైళ్లలో ప్రయాణిస్తున్న అనుమానాస్పద వ్యక్తులపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 160 మంది వ్యక్తులను ,15 రైళ్లను తనిఖీ చేశారు .అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను విచారణచేసి , అవసరమైన కౌన్సెలింగ్ ఇచ్చారు.అలాగే ప్రయాణికులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించి, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని సూచించారు.

శివయ్య సన్నిధిలో సంకటహర చతుర్థి పూజలు

శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం సంకట హర చతుర్థి పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆల యంలోని అంజంజి వినా యక ఆలయం వద్ద శాస్త్రోక్తంగా పూజలకు సిద్ధం చేసారు. ఆలయంలోని మూల విరాట్టు వద్ద ఎస్ఎంకె శ్రీని వాస గురుకుల్ పర్యవేక్షణలో కలశ స్థాపన జరిపిన తరువాత ఆలయ చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్‌చే సంకల్పం చేయించారు. తరువాత హోమాలు, హరతులు,ధూప దీప నైవేద్యాలు అందించారు. గతంలో ఆలయం వరకే నిర్వహించే సంకటహర చతుర్థి పూజలను భక్తుల భాగస్వామ్యం చేసారు.దాంతో స్థానిక భక్తులు పాల్గొంటున్నారు.ప్రతి నెల ఇక్కడి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లును ఆలయ ఇన్సె పెక్టర్ వెంకటస్వామి పర్యవేక్షించారు.

నిబంధనలు పాటిస్తూ భద్రతా చర్యలు విధిగా అమలుకావాలి

బాణాసంచా గోడౌన్ల తనిఖీల్లో ఎస్పీ

తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:
తిరుపతి జిల్లావ్యాప్తంగా ఉన్న బాణాసంచా గోడన్ల నిర్వాహకులు, యజమానులు ,దుకాణాదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, భద్రతా చర్యలు విధిగా అమలుచేయాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కూపుచంద్ర పేట వద్ద రెండు టపాకాయల దుకాణాలను తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా టపాకాయల తయారీ ,దుకాణాలలో విస్తృత తనిఖీలు చేస్తూ. ప్రజల భద్రత విషయంలో రాజీ పడేధోరణి లేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీ లలో దుకాణాల, గోడౌన్ల లైసెన్స్, నిల్వ సామర్థం, అగ్నిప్రమాదాల నుండి రక్షణ, భద్రతా చర్యలపై తనిఖీ చేపట్టి,దుకాణదారులకు తగు సూచనలు ఆదేశాలు ఇచ్చారు. ఈ తనిఖీ లలో చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్, తిరుచానూరు ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, తిరుపతి రూరల్ ఇన్స్పెక్టర్ మద్దయ్యఆచారి పాల్గొన్నారు.

హత్య కేసును చేధించిన పోలీసులు

నాయుడుపేట,
మార్చి 7, ప్రభాతవార్త
తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తిని అతి కిరాతకంగా కొట్టి హత్య చేసి మృతదేహాన్ని ఏడుమంది హిజ్రాలు రైల్వే పట్టాలపై పడవేసినట్లుగా విచారణలో వెల్లడైనట్లు నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పేర్కొన్నారు. పట్టణంలోని పోలీస్ సబ్ డివిజనల్ కార్యాలయంలో శనివారం అర్బన్ సీఐ సీ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బ్రహ్మనాయుడుతో కలిసి డీఎస్పీ చెంచుబాబు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. పట్టణంలోని ముస్లిం వీధికి చెందిన షేక్ హుస్సేన్‌ను పట్టణానికి చెందిన కొంతమంది హిజ్రాలు కిడ్నాప్ చేసి తీసుకువెళ్లారని ఈ నెల 26వ తేదీన అతని సోదరుడు ఉస్మాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేశామన్నారు. అయితే గూడూరు రైల్వే పోలీసులు పండ్లూరు సమీపంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం లభించడంతో హుస్సేన్ కుటుంబ సభ్యులు గూడూరు వెళ్లి హుస్సేన్ మృతదేహంగా గుర్తించారు. అయితే రైల్వే పోలీసుల నుంచి ఈ కేసును నాయుడుపేట పోలీసులు బదలాయించి హత్యకేసుగా నమోదు చేశారు. ఈ క్రమంలో హుస్సేన్‌ను బంగారు గొలుసు కోసమే పట్టణంలోని విన్నమాల నివాసం ఉంటున్న రాయపు భాను, భావన, సద, అశ్విని, గంగ, మైన, భవనీలు ఓ ఇంట్లో నిర్భంధించి తీవ్రంగా దాడిచేయడంతో హుస్సేన్ మృత్యువాత పడడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మృతదేహాన్ని రైలు పట్టాలపై పడవేసి ఆత్మహత్యగా చిత్రీకరించాలని కుట్రలు పన్నడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తులో ఏడుమంది హిజ్రాలు కలిసి హుస్సేన్‌ను హత్యచేసి రైల్వేట్రాక్‌పై పడవేసినట్లుగా విచారణలో వెల్లడైందన్నారు. హుస్సేన్ హత్యచేసిన ఏడుమంది హిజ్రాలను విన్నమాల సచివాలయం వద్ద అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు వివరించారు. హత్యకేసును చేధించడంలో చాకచక్యంగా వ్యవహరించిన డీఎస్పీ చెంచుబాబుతో పాటు సీఐ వెంకటేశ్వర్లును ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు అభినందించినట్లు తెలిపారు.

రైలులో గంజాయి పట్టివేత

- ఆర్‌పీఎఫ్ అదుపులో ఇద్దరు యువకులు

సూళ్లూరుపేట, మార్చి 7 ప్రభాతవార్త: సూళ్లూరుపేట-నాయుడుపేట మధ్య ధన్‌బాద్-అలప్పుజా ఎక్స్‌ప్రెస్ రైలులో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను ఆర్‌పీఎఫ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం రాత్రి నిర్వహించిన తనిఖీలలో భాగంగా వీరిద్దరు పట్టుబడ్డారు. ఒడిశా నుంచి తమిళనాడుకు గంజాయి తరలిస్తున్న తమిళనాడుకు చెందిన విఘ్నేష్ (21), శివ (20)అను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి సుమారు 18 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 9 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. శనివారం గుమ్మిడిపూండి ఆర్‌పీఎఫ్ స్పెషల్ టీమ్ ఆర్‌పి మీనా నేతృత్వంలోని బృందం వారిని సూళ్లూరుపేట ఆర్‌పీఎస్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌కు అప్పగించారు. అనంతరం నిందితులను తమిళనాడు డ్రగ్ నియంత్రణ విభాగానికి అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

పుత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త :
పుత్తూరు మండలంలోని జాతీయ రహదారిపై గొల్లపల్లి వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. కార్వేటినగరం చెందిన గంగయ్య కుమారుడు రవి (45), గొల్లపల్లి వద్ద వున్న ఎసిజె కల్యాణమండపంలో జరిగే వివాహానికి హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై పుత్తూరు నుంచి వెళుతున్నాడు. అదే సమయంలో వడమాలపేట మండలానికి చెందిన హరి (27) ద్విచక్ర వాహనంపై పుత్తూరు నుంచి వడమాలపేట వెళుతున్నాడు. సరిగ్గా గొల్లపల్లి వద్దకు వచ్చేసరికి రోడ్డుకు అటు వైపున్న కల్యాణమండపానికి వెళ్లేందుకు రవి కుడి వైపునకు ద్విచక్ర వాహనాన్ని తిప్పాడు. వెనకాలే వేగంగా వస్తున్న హరి ఆకస్మాత్తుగా కుడి వైపున తిరిగిన రవి వాహనాన్ని బలంగా ఢీకొన్నాడు. దాంతో తీవ్ర ప్రమాదానికి గురైన ఇద్దరూ సంఘటనా స్థలంలోనే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. 108 వాహనంలో పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళుతుండగా మార్గమాధ్యంలోనే ఇద్దరూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల్లో లబ్ది

కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో అర్హులైన అందరికీ సంక్షేమ పథకాల్లో లబ్ది కలుగు తుందని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం కెడిపల్లి పంచాయతీలో జరిగిన కెఎస్ఎస్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నా సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో లక్షలాది మందికి లబ్ది కలుగుతోందన్నారు. దీ ంతో పాటు కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున ్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, స్టేట్ డైరెక్టర్ శరవణ, నేతలు శ్రీనివాసులు, మహేంద్ర, సుబ్రమణ్యం, సంతోష్, కనకరాజు పాల్గొన్నారు.

పోలీసు అధికారులచే కార్డెన్ సెర్చ్

కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు శనివారం కుప్పం మండలంలోని ఎంకెనూరు గ్రామంలో డిఎస్పీ పార్థసారథి సూచనలమేరకు అర్బన్ సిఐ శ ంకరయ్య, ఎస్సై బాబులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా రికా ర్డులు లేని కొన్ని టువీలర్లును స్వాధీనం చేసుకున్నా రు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే తెలపాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే కార్డెన్ సెర్చ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బందిపాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లకు 15మంది ఎంపిక

బైరెడ్డిపల్లి, మార్చి 7 ప్రభాతవార్త

చెన్నై శంకర నేత్రాలయ, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారిచే స్థానిక జడ్పీహైస్కూల్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. శిబిరంకు36మంది హాజరు కాగా వైద్యులు కంటి పరీక్షలు జరిపి 15మందిని ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేశారు. శిబిరంకు వచ్చిన వారికి శ్రీనివాస హోటల్ దిలీప్ భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు మురళీకృష్ణ, శ్రీనివాసులు, రమణ, గంగాధర ం, చంద్ర, చిన్నప్ప, జయరాంరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపు

చిత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించడానికి పక్కా ఏర్పాట్లు చేపట్టాలని, మహిళా సాధికారిత బావనకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల నిర్వహణ డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో చేపట్టాలన్నారు. అలాగే చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి ఓ ప్రకటనలో తెలిపారు.

పక్కాగా నేర నియంత్రణకు ఎస్పీ శ్రీకారం

- జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లు, నేర చరిత్ర కల్గిన వారికి పోలీసులు కౌన్సెలింగ్

చిత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ మరింత పక్కాగా చేపట్టడానికి ఎస్పీ తుషార్ డూడి శ్రీకారం చుట్టారు. ఇందులో బాగంగా ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు పర్యవేక్షణలో పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న రౌడీ షీటర్లు, నేర చరిత్ర కల్గిన వ్యక్తులు, చెడు నడత కల్గిన వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. కౌన్సెలింగ్ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు చట్టంను గౌరవించి సత్‌ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవర్తనకు స్వస్తి చెప్పాలని స్పష్టం చేస్తున్నారు. చిన్న కారణాలతో గొడవలు, దాడులు, బెదిరింపులు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా కుటుంబసభ్యులతో కలిసి శాంతియుతంగా, గౌరవంగా జీవనం సాగించాలని కోరుతున్నారు. అలాగే రౌడీ షీటర్ల కదలికలపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేస్తున్నారు.

చలివేంద్రంను ప్రారంభించిన ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు

చిత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త: చిత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అడిషనల్ ఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు శనివారం చలివేంద్రంను ప్రారంభించారు. ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం పెరుగుతున్న ఎండలతో ప్రజలకు చల్లని తాగునీరు లభిస్తుందన్నారు. ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ పోలీసులు పోలీసు సుజల వాటర్ ప్లాంట్ నుండి తాగునీటిని ఈ చలివేంద్రంకు అందిస్తున్నారన్నారు. ట్రాఫిక్ స్టేషన్ ఆవరణలో వుండే ఆటో డ్రైవర్లు, ప్రయాణీలకు ఈ చలివేంద్రం దప్పిక తీర్చుతుందన్నారు. ప్రజలకు ఉపశమనం కల్పించడంతో పాటు పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎఎస్పీ పేర్కొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణ కాలేదు - తహశీల్దార్

రామకుప్పం, మార్చి 7 ప్రభాతవార్త

మండలంలోని బందార్లపల్లి పంచాయతీ వద్ద హాస్టల్‌కు సంబంధించిన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాలేదని తహశీల్దార్ కౌలేష్ తెలిపారు. హాస్టల్‌కు సంబంధించిన 1.03 ఎకరాల భూమిని సర్వే చేశ్యామన్నారు. కాగా పక్కనే ఉన్న మరో సర్వేనెంబర్ భూమి కలిగిన వ్యక్తి 12 సెంట్లు ఇంటి కోసం పని మొదలుపెట్టాడన్నారు. ఈనెల 5న సర్వే చేసిన వెంటనే ఆ 12 సెంట్ల స్థలం ప్రభుత్వ భూమి అని చెప్పడంతో అతను పనులు నిలిపేశాడన్నారు. హాస్టల్ భూమిని ఎవరూ ఆక్రమించలేదని త్వరలోనే ఫెన్సింగ్ వేసి హాస్టల్‌కు అప్పగిస్తామన్నారు.

నేడు మహిళా దినోత్సవ వేడుకలు : కడ పి.డి.

కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త కుప్పం ఏరియా డెవలప్‌మె ంట్ అథారిటీ (కడ) అధ్వ ర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కుప్పం ఎ ంఎఫ్‌సి జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం8.30గంటలనుంచి కార్యక్రమాలు మొదలవుతాయన్నారు సందర్భంగా మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. విధుల్లో ప్రతిభ చూపిన మహిళా ఉద్యోగులకు అవార్డులు ప్రదానం కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే ఫ్రంటియార్ మార్కెట్స్, మైనా మహిళ, ప్యూర్, ఇజిమార్ట్‌సంస్థల స్టాల్స్ ఏర్పాటు ఉంటుందన్నారు. మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలి

- కెఇసి వైస్‌ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్

కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త మహిళలు తాము అడుగులు వేసే రంగంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్‌ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ పేర్కొన్నారు. కెఇసిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం2026ను కళాశాల మహిళా సాధికారత విభాగం అధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో తమదైన శైలిలో రాణిస్తూ పురుషులతో సమానంగా పోటీపడుతున్నారన్నారు. పలు ప్రసిద్ధ కంపెనీలకు మహిళలే సిఇఒలుగా నేడు వ్యవహరిస్తున్నారంటే మహిళలు ఏ స్థాయిలో రాణిస్తున్నారో అర్థమవుతుందన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా హాజరైన వన్ఎ ఒవన్‌బి డైరెక్టర్ దీపికా వెంకటేష్ మాట్లాడుతూ మహిళలు విద్యలో రాణిస్తే తదనంతరం వివిధ రంగాల్లో స్థిరపడే అవకాశాలు ఉ ంటాయన్నారు. ప్రస్తుత సమాజ ంలో మహిళలు కీలకపాత్ర వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు, వైస్‌ప్రిన్సి పాల్‌డాక్టర్‌భాస్కరన్, అసోసియేట్ ప్రొఫెసర్ సత్యవాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ వార్షికోత్సవం

కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త



స్థానిక డాక్టర్ వైసి జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ వార్షికోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ద్రవిడ వర్సిటీ వైస్‌చాన ్సలర్ ఆచార్య ఎం. దొరస్వామి మాట్లాడుతూ సా ంకేతిక విద్య అత్యున్నతమైనదన్నారు. ఇక్కడ నేర్చుకునే విద్య దేశంలో ఉత్పత్తి అయ్యే ప్రతి వస్తువుకు ఉపయోగపడి దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలని సూచించారు. భారత వాయుసేన విశ్రాంత ఇంజనీర్ జవహర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, మంచి నడవడిక కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ రామకృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించి ప్రాంగణ నియామకాలు చేస్తున్నామన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, శాఖాధిపతులు శ్రీనివాసులు, మల్లపరాజు, సయ్యద్ హుసేన్, నాగరత్న, ప్రవీణ్‌కుమార్, చెన్నారెడ్డి, రూపేష్‌కుమార్, మాణిక్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అందించడమే లక్ష్యం

- ఐడిపిఎస్ డైరెక్టర్ బిఎం దయానిధి - ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు !!



కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త చిన్నారులకు విలువలతో కూడిన విద్యను అందించడమే తమ లక్ష్యమని ఇ ంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్, ఎస్‌వి గ్రూప్ ఛైర్మన్ బిఎం దయానిధి పేర్కొన్నారు. శనివారం ఐడిపిఎస్‌లో యుకెజి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను డైరెక్టర్లు బిఎం దయానిధి, బి.లోహిత కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట ్లడుతూ విద్యార్థుల భవిష్యత్తు విద్యా ప్రయాణానికి బలమైన పునాది వేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పిల్లల ప్రతిభను అభినందించారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా చిన్నారులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యపై మక్కువ చూపాలి : ఎస్సై

శాంతిపురం, మార్చి 7 ప్రభాతవార్త

విద్యార్థులు చిన్నతనం నుంచే విద్యపై మక్కువ చూపి ఉన్నత లక్ష్యాలు సాధించాలని రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ సూచించారు. శనివారం స్థానిక వివేకానంద స్కూల్ వార్షికోత్స వ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ మహనీ యులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల పట్ల గౌరవం కలిగి ఉండాలన్నారు. కరసా ్ప ండెంట్ ఆశ శంకరప్ప మాట్లాడుతూ తమ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని ఎంతోమంది ఇక్కడ చదివి ఉన్నత స్థాయికి చేరారన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలోఅమ్ముమాలతి, సుబ్రమణ్యం, ఆనంద్, సరళ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాళిగానూరులో పోలీసు అధికారుల పల్లెనిద్ర

శాంతిపురం, మార్చి 7 ప్రభాతవార్త మండలంలోని కడపల్లి పంచాయతీ కాళిగానూరు గ్రామంలో రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలో మహిళల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు, చట్టాల గురించి వివరించారు. గ్రామస్తు లకు హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కడపల్లి పార్టీ అధ్యక్షుడు బీరేష్, స్థానిక నేతలు

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

జనసేన తీర్థం పుచ్చుకున్న గుర్రం రఘురామ్ చౌదరి

తవణంపల్లె, మార్చి 7 ప్రభాతవార్త: ప్రముఖ పారిశ్రామికవేత్త, సిద్దార్థ్ ఆగ్రో ప్రాసెసింగ్ సంస్థ అధినేత మండలంలోని జి.గొల్లపల్లెకు చెందిన గుర్రం రఘురామ్ చౌదరి శనివారం తన అనుచరులతో కలసి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆపార్టీ ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్ళూరి సమక్షంలో పార్టీలో చేరారు. ఈమేరకు వారు రఘురామ్ చౌదరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ ్వనించారు. ఈసందర్భంగా కొణిదెల నాగబాబు, రామ్ తాళ్ళూరిలు మాట్లాడుతూ గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు, అలాగే రఘురామ్ చౌదరి మాట్లాడుతూ జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకోసం పార్టీ విధివిధాలనాలకు కట్టుబడి చిత్తూరు పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలతో కలసి సమన్వయంతో కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఐటీ కోఆర్డినేటర్ ఉయ్యాల శ్రీనివాస్, కార్యదర్శి ఏపీ శివయ్య, చిరంజీవి యువత అధ్యక్షులు పూల ప్రభాకర్, జిల్లా జనసేన నాయకులు ఎం.మహేష్‌సే ్వరో, డి.వెంకటేశ్వర్లు(చిన్న), కుమార్, ఏఎస్ ఉదయ్‌కుమార్, పవన్‌కుమార్, ఆవుల శాంతమూర్తి, కిరణ్, ప్రభాకర్, పూల హేమంత్‌లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా రఘురామ్ చౌదరి స ్వయానా సోదరుడు వెంకటేశ్వర చౌదరి మండల టీడీపీ అధ్యక్షుడిగా కొనసాగుతుండగా రఘురామ చౌదరి జనసేన తీర్థ పుచ్చుకోవడం గమనార్హం.

ఎం.పైపల్లెలో అపోలో ఆస్పత్రిచే 92 మందికి ఉచిత వైద్యపరీక్షలు

కాణిపాకం, మార్చి 7 ప్రభాతవార్త:

ఐరాల మండలంలోని ఎంపైపల్లె గ్రామంలో అరగొండ అపోలో ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల వ్యాధులకు సంబందించి వైద్యనిపుణులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈమేరకు ఈ శిబిరం ద్వారా 92 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 10 మంది రోగులను శస్త్ర చికిత్సల నిమిత్తం ఎంపిక చేశారు. వారికి అరగొండ అపోలో ఆస్పత్రిలో శస్త్రచికిత్సలు నిర్వహించనున్నారు. అలాగే రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అపోలో మెడికల్ కాలేజి అద్వయిజర్ సత్యనారాయణరెడ్డి, ఇన్‌చార్జి బాలరాజు, వైద్యులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ జితేంద్రనాథ్, డాక్టర్ దుర్గాకుమారి, డాక్టర్ స్వాతి, కాణిపాకం ఎస్సై నరసింహులు, పీఆర్‌ఓ కమృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపల్లె ఎస్టీకాలనీలో కార్టన్ చర్చ్: 10 వాహనాలు స్వాధీనం

ఐరాల, మార్చి 7 ప్రభాతవార్త: మండలంలోని గుండపల్లె ఎస్టీ కాలనీలో ఐరాల పోలీసులు శనివారం కార్టన్ చర్చ్ నిర్వహించారు. కల్లూరు సీఐ జయరామయ్య ఆధ్వర్యంలో ఐరాల, కల్లూరు ఎస్సైలు జయశ్రీ, వెంకటేశ్వర్లు ఆశ్వర్యంలో సిబ్బంది ఎస్టీ కాలనీలో గంజాయి విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అయితే గంజాయి దొరక్కపోగా సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా గ్రామస్థులతో సమావేశమైన సీఐ జయరామయ్య మాట్లాడుతూ ఎవరైనా గంజాయి విక్రయాలకు గానీ, అసాంఘిక కార్యక్రమాలకు గానీ పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మత్తు పదార్థాలకు దూరంగా వుండాలి : సిఐ

పలమనేరు, మార్చి 7 ప్రభాతవార్త: బ్రాందీ సారా డ్రగ్స్, బీడీ, సిగరెట్, చుట్టలు, పొగాకు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని పలమనేరు సిఐ మోహన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పలమనేరు ఎంబిటి రోడ్డులో అవగాహన సదస్సు, మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడినవారు ఎప్పటికీ ఈ వ్యసనం మానుకోలేక తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా యువత తమ బంగారు భవిష్యత్తును చేజేతులా పాడు చేసుకుంటున్నారని దీనివల్ల 70 ఏళ్ళు బతికే వారు 30, 40 ఏళ్ళకే వ్యాధుల బారిన పడి మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నుండి ఎప్పటికీ మత్తు పదార్థాలు సేవించమని ఇతరులకు ఆదర్శంగా వుంటామని ప్రతిజ్ఞ చేయించారు. సిఐ పరశురామ్, ఎస్ఐ స్వర్ణతేజ, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సివిల్ పరీక్షల్లో పలమనేరు విద్యార్థిని జయశ్రీ విజయభేరి

పలమనేరు, మార్చి, ప్రభాతవార్త:

దేశ వ్యాపంగా జరిగిన సివిల్ పరీక్షల్లో పలమనేరుకు చెందిన విద్యార్థిని జయశ్రీ విజయభేరి మోగించింది. 360 ర్యాంకుతో సంచలనం సృష్టించింది. చిత్తూరు జిల్లా పలమనేరు రూరల్ మండలం జరావారిపల్లెకు చెందిన మునెమ్మ, శ్రీరాములరెడ్డి కుమార్తె రాయలం జయశ్రీ మధ్యతరగతి కుటుంబం నుండి చదువుకొని అంచెలంచెలుగా పై స్థాయికి చేరింది. పలమనేరు ఎలీనా బెటీనీ పాఠశాలలో ప్రాథమిక విద్య, శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ విద్య, పులివెందులలో బిటెక్ జెఎన్టీయు పూర్తి చేసింది. అనంతరం సివిల్ సర్వీస్ ఎంచుకొని రెండు సార్లు ఐఎఎస్ పరీక్షలు రాసింది. ఐతే దురదృష్ట వశాత్తు ర్యాంకు రాకపోవడంతో నిరాశ చెందక ఐపిఎస్ పరీక్షకు సిద్దమైంది. దేశ వ్యాప్తంగా జరిగిన ఐపిఎస్ పరీక్షల్లో అదృష్ట వశాత్తు 360 ర్యాంకు సాధించింది. దీంతో జయశ్రీ పేరు మారుమోగిపోయింది. విషయం తెలుసుకున్న సిఐలు మోహన్‌రెడ్డి, పరశురామ్, ఎస్ఐ స్వర్ణతేజ జయశ్రీనిఅభినందించారు. పోలీస్‌శాఖకుసంబంధించిపలమనేరుకు చెందిన విద్యార్థి ఐపిఎస్ ర్యాంకు సాధించడం సంతోషదాయకమన్నారు. జయశ్రీ మాట్లాడుతూ తనకు ఈ ర్యాంకు రావడానికి అన్నివేళలా తనకు సహకరించిన తల్లిదండ్రులు, సోదరుడు కారణమని ఐపిఎస్ చదువుతో పోలీస్ శాఖలో పనిచేసే అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతమనితెలిపారు. అనంతరం సత్యగంగమ్మగుడిలో ప్రత్యేక పూజలు చేశారు.

రైల్వే కోడూరు డివిజన్

డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

రైల్వేకోడూరు, మార్చి 7 ప్రభాతవార్త

రైల్వే కోడూరు మండలంలోని కే బుడుగుంట పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను రూపునంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలకు మరియు పార్టీలకు అతీతంగా విద్య, ఆరోగ్యం అభివృద్ధి రంగాలలో ఎన్నో సంవత్సరాలుగా కోడూరు ప్రజలకు సేవలను అందిస్తున్నామని ముక్కా వరలక్ష్మి అన్నారు. కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. మహిళలు ప్రతి రంగంలో ముందంజలో గెలుస్తూ సమాజాభివృద్ధికి ముఖ్యపాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కట్ట ఉమా, సంయుక్త, పుష్పలత, వెలుగు ఏపీఎం వసుంధర, గ్లోబల్ ట్రస్ట్ పార్థసారథి తో పాటు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి మండల సమస్యలు.

చిట్వేలి, మార్చి7 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లును శనివారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మండల ప్రధాన సమస్యలను వివరించడం జరిగిందని టిడిపి మండల బాధ్యుడు కాకర్ల నాగార్జున తెలిపారు మండల ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల రెవె న్యూ సమస్యలను కలెక్టర్ దృష్టికి చేరవేశామన్నారు. సమస్యల పట్ల ప్రత్యేక చొరవ చూపి సత్వరమే ప్రజలకు న్యాయం చేయాలని, మండల అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ ను కోరినట్లు కాకర్ల తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బుంగటావుల రాజశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థి అదృశ్యం

కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో చదువుతున్న ఓ విద్యార్థి కన్పించకపోవడంతో అతని తండ్రి కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుతు తెలిపిన మేరకు వివరాలిలా.. పెద్దపంజాణి మండలం తుర్లపల్లి గ్రామంకు చెందిన సుబ్రమణ్యం కుమారుడు తరుణ్ కుప్పంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో ఫస్టియర్ (ఇసిఇ) కోర్సు చదువుతున్నాడు. ఇతను కుప ్పంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో ఉండేవాడు. నాలుగు రోజుల క్రితం హాస్టల్ నుంచి ఇంటికి వస్తున్నానని తరుణ్ కుప్పం నుంచి బయలుదేరాడని అయితే ఇంతవరకు ఇల్లు చేరలేదని తరుణ్ త ండ్రి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పెద్దపంజాణి, మార్చి 7 ప్రభాతవార్త

స్థానిక ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యా యినులు ఇందిరా గురుదేవి, తేజోవతి, షహీమున్నిసాలను ఘనంగా సత్కరించారు. హెచ్ఎం బాబు రెడ్డి మాట్లాడుతూ మహిళా ఉపాధ్యా యినుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాగరాజ, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నా గౌరి వైద్య కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవం

పుత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త : మండలంలోని అన్నా గౌరి మెడికల్ కాలేజీలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జె.రాధ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో విశేష ప్రతిభ కనపరుస్తున్నారని తెలిపారు. ఒక విద్యావంతురాలైన మహిళ వల్ల ఆమె కుటుంబంతో పాటు మెరుగైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. వైద్య రంగంలో గతంలో కంటే మహిళల సంఖ్య నానాటికీ పెరుగుతోందని దీని వల్ల పేద మహిళలకు మరింత మంచి వైద్యం అందే అవకాశాలుంటాయని తెలిపారు. అనంతరం కాలేజీ సిఇఒ ఆనంద్, డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, డీన్ అనూరాధ తదితరులు మహిళా సాధికారతపై ప్రసంగించారు. కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ సిద్ద నాయక్, సూపరింటెండెంట్ రవి, ఇంకా డాక్టర్ సుభాషిణి, మిధున్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన స్థలాన్ని రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయండి

పుత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త : మండలంలోని ఎగువ గూలూరు దళితవాడకు చెందిన శ్మశాన స్థలాన్ని కాపాడి, రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని దళిత, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య, సిపిఐ మండల కార్యదర్శి డి.మహేష్ తహశీల్దారు వెంకటేశ్వర్లును కోరారు. ఈ మేరకు శనివారం వీరు తహశీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. శిరుగరాజుపాలెం రెవెన్యూ పరిధిలోని 89/1లో వున్న 3.24 సెంట్ల భూమిలో కొంత భాగం శ్మశానానికి పోగా మిగిలిన స్థలంలో 1969 నుంచి వ్యవసాయం చేస్తూ దానిపై వచ్చిన ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగిస్తున్నట్టు తెలిపారు. ఈ భూమిపై కొందరు డికెటి పట్టాలు పొందితే, అధికారులు చుట్టూ తిరిగి దళితులు ఆ పట్టాలను రద్దు చేయించి భూమిని కాపాడుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆ స్థలంలోని మామిడి చెట్లను వేలం వేసే ప్రయత్నాన్ని అడ్డుకున్నారని తెలిపారు. తహశీల్దారు మాట్లాడుతూ గ్రామానికి కేటాయించిన శ్మశాన స్థలం ఎవరికి చెందదని స్పష్టం చేశారు. అయితే భూమిని రెవెన్యూ రికార్డుల్లో శ్మశాన భూమిగా పొందుపరచాలని దళితులు డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు టి.రవి, భూపాల్, శ్రీనివాసులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలను మహారాణులు చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యం

: టిడిపి మండల అధ్యక్షులు మోహన్ మురళి

వెదురుకుప్పం, మార్చి 7 ప్రభాతవార్త : మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించి రాణించడంకు చేయూతనిచ్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మహిళ సాధికారతకు కృషి చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకే దక్కుతుందని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శనివారం కార్వేటినగరం ఐసిడిఎస్ సిడిపివో శోభారాణి ఆధ్వర్యంలో ముందుస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్ని రంగాలలో రాణించేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రతి ఏటా మార్చి 8న మహిళలను ప్రోత్సహించడంకు అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శకుంతల, ఎపియం పరుశురామ రెడ్డి, సిసిలు మాధవ రెడ్డి, కార్వేటినగరం ప్రాజెక్టు కోశాధికారి లక్ష్మీనరసమ్మ, నాయకులు ఉమా, నీరజా, జయసుధ, భాను, పలువురు అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పులిచెర్ల, మార్చి 7, ప్రభాతవార్త పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సిడిపిఒ వాణి శ్రీ దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8వ తేది జరుగుతుందన్నారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారన్నారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆదరణ మహిళలకు గౌరవం గుర్తింపునిస్తోందని తెలిపారు. స్త్రీ, పురుష సమానత్వం మహిళా సాధికారతకు ప్రోత్సహిస్తూ ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అని తెలిపారు. వైస్ ఎంపిపి ఈశ్వరి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే లింగ సమానత్వం పాటించాలని దానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, శిరీష, మల్లీశ్వరి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీకాలనీ అభివృద్ధికి నియోజకవర్గ ఇన్చార్జిని కలిసిన తెలుగు యువత నాయకులు

పులిచెర్ల, మార్చి 7, ప్రభాతవార్త పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రరెడ్డిని శనివారం పులిచెర్ల మండలం పోశంవారిపల్లి పంచాయితీ దిన్నుపాటివారిపల్లి తెలుగు యువత కలిసి కొన్ని మండల ఎస్సీ కాలనీలోని మౌలిక వసతులు, గ్రామాలు అభివృద్ధిపై చర్చించారు. అన్నింటికీ సానుకూలంగా స్పందించి తన వల్ల సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తూ మీకు అందుబాటులో వుంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, దాము, కింగ్ హరి, గుండ్లూరు సునీల్, గురుస్వామి, కార్తీక్, మోహన్, గణేష్, శివ మని, తనోజ్, గణేష్, పృథ్వి, డిల్లి బాబు, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పులి రామచంద్రను పరామర్శించిన మాజీ ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి, మార్చి 7 ప్రభాతవార్త ఇటీవల ఓ కేసులు అరెస్టు అయి బెయిల్‌పై విడుదలైన మాజీ కౌన్సిలర్ పులి మౌనిక, ఆమె భర్త పులి రామచంద్రయ్యలను శనివారం మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తన పరివారంతో పరామర్శించారు. త్వరలో మన ప్రభుత్వం వస్తుందని వారికి ధైర్యం చెప్పారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో పరిపాలిస్తున్న ప్రభుత్వా నికి కాలం చెల్లిందన్నారు. వైకాపా పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పుడూ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు వైకాపా నాయకులు అంజూరు తారక శ్రీనివాసులు, యుగంధర్‌రెడ్డి చంద్ర, అప్పిని సుధాకర్, ఉత్తరాజి శరవణ కుమార్, కంఠా ఉదయ్‌కుమార్, బుల్లెట్ జయశ్యాం, మున్నారాయల్ రామచంద్రారెడ్డి కామి వెంకటేశ్వర్లు, సురేష్, డాక్టర్ శంకర్, మునికృష్ణారెడ్డి, లక్ష్మీపతి, వళ్ళం గోపి, మధురెడ్డి, పఠాన్ ఫరీద్‌ఖాన్ సురేష్, మని, అట్ల రమేష్, అస్లాం, జులేషా, పజల్ ప్రసాద్ గుణ, శివ తదితరులున్నారు.

ఎంపేడు పిహెచ్‌సిలో అంగన్‌వాడీలకు ఆరోగ్యపరీక్షలు

శ్రీకాళహస్తి రూరల్, మార్చి 7 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండలం ఎంపేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్ వాడీలకు ఆరోగ్యపరీక్షలను నిర్వహించారు. హెల్త్ ఆఫసర్ ఆసియా బేగం పర్యవేక్షణలో డాక్టర్లు సుధీర్ రంజిత ప్రత్యేక క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు రక్త పరీక్షలు బిపి, షుగర్ ఆరోగ్యపరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు త్వరలో హెల్త్ కార్డులను జారి చేయనున్న నేపథ్యంలో వైద్యపరీక్షలు నిర్వహించి రికార్డులను ఆన్‌లైన్‌లో పొందుపరచినట్లు డాక్టర్ సుధీర్ వివరించారు. శిశుసంక్షేమ శాఖ అధికారులు హరిత, ప్రియాంకలు అంగన్‌వాడీ టీచర్లు ఆరోగ్య విషయంలో సమతౌల్యత పాటించాలన్నారు. వ్యాయామం చేస్తూ వత్తిడి తగ్గించుకోవాలని సూచించారు. సూప ర్‌వైజర్లు మల్లీశ్వరి, మంజుల, ఆదిలక్ష్మీ, ప్రగతి స్వచ్ఛందసేవాసంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే సమాజ వికాసం

తొట్టంబేడు, మార్చి 7 ప్రభాతవార్త మహిళా చైతన్యంతోనే సమాజ వికాసం సాధ్యమౌతుందని టూటౌన్ ఎస్‌ఐ జ్యోతి అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ శ్రీకాళహస్తి శాఖ ఏర్పాట్లు చేసిన అంతర్జాతీయ మహాళా దినోత్సవం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎస్‌ఐ జ్యోతి మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మహిళలు అగ్రస్థానంలోకిరావాలని పిలుపు నిచ్చారు. ఆసాంఘీక శక్తుల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చట్టాల పట్ల ప్రతి విద్యార్థిని అవగాహన కల్గి ఉండాలన్నారు. తాము అవగాహన కల్గి ఉండటమే కాకుండా మహిళలను చైతన్య పరచాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు ఎస్‌ఎఫ్‌ఐ నేతలుచుట్టు గురవయ్య,, తులసీ, నాగ, సుకుమార్, ఐద్వానేతలు రాధమ్మ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్‌అదాలత్

శ్రీకాళహస్తి మార్చి 7 ప్రభాత వార్త ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14న జరుగు జాతీయ లోక్ అదాలత్ శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్ట్ ఆవరణలో జరుగుతుందని 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ పోలీసు ఉన్నత అధికారుల సమావేశంలో తెలిపారు. న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రాబోవు మార్చి 14 వ జరుగు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని కోరారు. శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయము, ధనము ఆదా అవుతుందని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు, దానికి అప్పీలు ఉండదని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చు అని , రాజీకి లోబడిన క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో ప్రీలిటికేషన్ కేసులు కోర్ట్ లో పెండింగ్ లేని కేసులు రాజీ చేస్తారని కక్ష దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లోక్ అదాలత్ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ బేబీరాణి, జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ, శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి, శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింట్లో విద్యార్థిని ప్రతిభ

తొట్టంబేడు, మార్చి 7 ప్రభాతవార్త మలేషియాలోని కౌలాలంపూర్‌లో నిర్వహించబడిన అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ సీరియస్‌లో భారతదేశం తరుపున బి.బి.ఎఫ్.ఐ వారి ఆధ్వర్యంలో పురుషుల ,మహిళల జట్లు పాల్గొన్నారు. మహిళా జట్టులో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి డిగ్రీ మహిళా కళాశాలలో డిగ్రీ పీజీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థిని మల్లాపు. స్వర్ణలత ప్రాతినిధ్యం వహించడమైనది. టెస్ట్ సిరీస్ నందు స్వర్ణలత తన ప్రతిభను చాటి జట్టు గెలుపునకు కృషి చేశారు. టెస్ట్ సిరీస్ నందు భారతదేశపు జట్టు ప్రథమ స్థానం పొంది గోల్డ్ మెడల్ సాధించడమైనది. ఆమెను అభినందిస్తూ శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ ,పిడి నరసింహారావు , సీనియర్ ప్లేయర్ ప్రభాకర్, కోచ్ క్రాంతి కుమార్ స్వర్ణలత ని సత్కారచి అభినందనలు తెలిపారు. చిత్తూరు జిల్లా చిత్తూరు జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ, రాష్ట్ర బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అయినా పసుపులేటి బాలాజి చిత్తూరు జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. వెంకటస్వామి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

తొట్టంబేడు మార్చి 7 ప్రభాతవార్త తొట్టంబేడు మండలంలోని దిగువసాంబయ్యపాళెం ఫౌండేషన్ పాఠశా లలో ఉపాధ్యాయులు రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత కయ్యూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి భాగస్వాములవుతన్న మహిళలు ఆయా, మధ్యాహ్న భోజన నిర్వహకురాలు అంగన్ వాడి కార్యకర్తల సేవలను మరచిపోలేనివి అని ఈ సందర్భంగా వారికి తమ తరఫున ఘన సన్మానాలు చేస్తున్నామన్నారు. మాధవి, పద్మ, మోహన్‌రాణి, జయరత్న పాఠశాల విద్యాకమిటి చైర్మెన్ కల్పన విద్యార్థినివిద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

ముస్లింలకు మాజీ కౌన్సిలర్ ఇఫ్తార్ విందు

శ్రీకాళహస్తి, మార్చి 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని కుమారస్వామి తిప్పలోని ఖుబా మస్‌జిద్‌లో మాజీ తెలుగుదేశం కౌన్సిలర్ ఎస్ బషీర్ ఉపవాసదీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును అందించారు. శ్రీకాళహస్తిలో 20 మసీదులున్నాయి. వేలాది మంది ప్రతి రోజూ ఉపవాసదీక్షలు పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక్కొక్క మసీదులో ఒక్కొక్క రోజు నాయకులు పార్టీలతో ప్రమేయం లేకుండా ఇఫ్తార్ విందును అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఖుబా మస్‌జిద్‌లో బషీర్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీకి చెందిన ఖలీల్, వైకాపా కుచెందిన సిరాజ్ తదితరులు హాజరయ్యారు. చుట్టుపక్కల నివాసులు ఇఫ్తార్ విందును ఆరగించి దువా చేసారు.

రోడ్డుకు బ్రేక్ కట్ పెయింట్ వేసిన బత్తలవల్లం గ్రామ యువకులు

వరదయ్యపాలెం, మార్చి 7 ప్రభాతవార్త మండలంలోని బత్తలవల్లం గ్రామం వరదయ్యపాలెం నుంచి తడకు వెళ్లే మార్గంలో రహదారులు పూర్తిగా హెవీ ట్రాఫిక్ లారీలు గ్రావెల్ లారీలు ఇటుగా అధికంగా వెళ్తూ ఉంటుంది. అటువైపు ప్రయాణించే ప్రయాణికులు తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. గమనించిన బత్తలవల్లం గ్రామం యూత్ గ్రామ సచివాలయం ఎదురుగా ఉన్న బ్రేక్ కట్ పెయింట్ వేశారు ఇది చూసి ప్రయాణికులు యూత్‌ను ఎంతో అభినందించారు. అధికారులు మరమ్మతులపై స్పందించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ప్రాణాల రక్షించాలని కోరుకుంటున్నారు.

18 నుంచి ఎంటెక్ పరీక్షలు .

తిరుపతి విద్య, మార్చి 7 ప్రభాతవార్త. ఎస్వీయూ పరిధిలో ఎంటెక్ ఫస్ట్, థర్డ్ సెమిస్టర్ రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని, ఈనెల 28వ తేదీవరకు జరగనున్న పరీక్షలకు విద్యార్థులు పరీక్షల ఫీజును ఈనెల 11వ తేదీలోపు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.

సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కకండి : సీఐ

విజయపురం, మార్చి 7 ప్రభాతవార్త: సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కకండని నింద్ర సీఐ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని ఎల్ల సముద్రం ఎస్టీ కాలనీ గ్రామస్తులతో సమావేశమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకులు, నేరాల పేరుతఓ ఫోన్ చేస్తారని వాటిని నమ్మి మోసపోకూడదని సూచించారు. గ్రామాల్లో తగాదాలు లేకుండా ఉండాలని, మద్యానికి బానిస కాకూడదని సూచించారు. ఏఎస్‌ఐ గోవిందరాజులు, సర్పంచ్ మమతా శ్రీరాములురెడ్డి, టీడీపీ నాయకులు ఆర్ముగంరెడ్డి, పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై దాడి

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 7 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండలం మన్నవరం అటవీ ప్రాంతంలో విచ్చలవిడిగా సాగుతున్న జూదంపై పోలీసులు కన్నెర్ర చేసారు. ఈ నేపథ్యంలో శనివారం మన్నవరం అటవీ ప్రాంతంలో సాగుతున్న జూద శిబిరంపై దాడి చేసారు. ఇక్కడ జూదం అడుతున్న 17మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 2.5లక్షల నగదును 15 సెల్ ఫోన్లను ఒక కారును స్వాదీనం చేసుకున్నారు. జూదం అడుతున్న వారు కడప, వెంకటగిరి, నెల్లూరుకు చెందిన వారని వివరించారు. శ్రీకాళహస్తి రూరల్ సిఐ ఇబ్రహీం, ఎస్‌ఐ వెంకటేశ్‌లు వారి సిబ్బంది దాడిలో పాల్గొన్నారు.

శక్తి రూపమే మహిళ

రామచంద్రాపురం, మార్చి 7 ప్రభాతవార్త: శక్తి రూపమే మహిళ అని మన సంస్కృతీ సేవ ట్రస్ట్ చైర్మన్ కాయం హరినాథ రెడ్డి అన్నారు. శనివారం కుప్పంబాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మహిళలను దుశ్శాలువలతో సత్కరించి, చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో ఆ ప్రాంతం సుభిక్షంగా వుంటుందన్నారు. మన ప్రాచీన కాలం నుండి మహిళలకు ప్రత్యేక స్థానం వుందన్నారు. మహిళ లేనిదే మానవాళి మనుగడ శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తేజ, డాక్టర్ పూర్ణిమ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలారా మేల్కోండి...మీ శక్తిని తెలుసుకోండి

రేణిగుంట, మార్చి 7, ప్రభాతవార్త ప్రభాతవార్త మహిళలు ఆదిశక్తి స్వరూపులని వారు తామే తక్కువ అనుకునే భావాన్ని వదిలిపెట్టి పురుషాధిక్య సమాజంలో పురుషులకు దీటుగా నిలబడాలని ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆర్పి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. రేణిగుంట మండలం కరకంబాడి అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో పట్టు సాధించాలన్నారు. ప్రతి మహిళ స్వతంత్రంగా ఉండి ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. ప్రత్యేకించి మహిళలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే చెడుపట్ల ఆకర్షితులు కాకుండా మంచిని ఆహ్వానించాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మహిళా యూనివర్సిటీ లార్డ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ మాధురి పరదేశి, తిరుపతి సిఐడి డిఎస్పి పద్మలత, విద్యా సంస్థ జాయింట్ సెక్రెటరీ పూజిత రెడ్డి, ప్రిన్సిపల్ నాదముని రెడ్డి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ రమ్య, డబ్ల్యూ డి సి కోఆర్డినేటర్ డాక్టర్ సునీత, డాక్టర్ పుష్పలత, డాక్టర్ హరిత, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

చెన్నైకి తరలిపోతున్న ఎర్ర బంగారం

వరదయ్యపాలెం, మార్చి 7, ప్రభాతవార్త మండలంలోని బత్తలవల్లం, ఇట్లాయపాలెం, చెదురుపాకం హద్దు అదుపు లేకుండా గ్రావిల్ టిప్పర్లతో చెన్నైకి, తదితర ప్రాంతాలకు తరలిస్తున్న గ్రావెల్ గ్రావిల్ లోడ్లు వల్ల రోడ్లు దెబ్బతిని ప్రజా ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. చుట్టు ప్రక్కల ప్రాంతాల నివసిస్తున్న ప్రజలు భయాందోళన గురవుతున్నారు. వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం అడవి ప్రాంతంలో నుండి గ్రావెల్ నుతరలిస్తున్న టిప్పర్లను ఆపి మహిళలు ధర్నాకు దిగారు. అధికారుల అండదండలతో గ్రావెల్ మాఫియా జరుగుతుందని ఆ గ్రామ మహిళలు తెలియజేశారు.

తిరుపతి డివిజన్

పెరుమాళ్ళపల్లిలో డ్రైనేజ్ సమస్య తీవ్రతరం

తిరుపతిరూరల్, మార్చి 7 ప్రభాతవార్త: మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామ పంచాయతీలో పారిశుధ్య సమ స్యలు తీవ్రమైన స్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా అగ్రికల్చర్ రోడ్డు (నర్సింగ్ కాలేజీ రోడ్డు) పరిసర ప్రాంతాల్లో డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో స్థానిక ప్రజలు, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని ఇల్లపాలెం, చందమామపల్లి, కొత్త ఇండ్లు ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గంలో గత ఐదేళ్లుగా డ్రైనేజ్ నీరు రోడ్డుపైనే ప్రవహిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై మురికినీరు నిల్వ ఉండటంతో ప్రజలు అదే నీటిని తొక్కుకుంటూ ఇళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనదారులు కూడా ఈ మార్గంలో ప్రయాణించేటప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజ్ కాలువలను శాశ్వతంగా మరమ్మత్తు చేసి, మురికినీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని, లీకేజీ ఉన్న త్రాగునీటి పైప్‌లైన్‌ను తక్షణమే బాగు చేయాలని, రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త పిచ్చి మొక్కలను తొలగించి పారిశుధ్య పనులు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణించే ఈ ప్రధాన రహదారిని అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పెరుమాళ్ళపల్లి గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంటిపన్నులు చెల్లించండి...పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

-ఎంపిడిఓ మస్తాన్ వల్లి

తిరుపతిరూరల్, మార్చి 7 ప్రభాతవార్త: సకాలంలో ఇంటిపన్నులు చెల్లించి... పంచాయతీ అభివృద్ధికి

సహకరించాలని తిరుపతిరూరల్ ఎంపిడిఓ మస్తాన్ వల్లి కోరారు. శనివారం చెర్లోపల్లి, పేరూరు, తుమ్మలగుంట గ్రామ సచివాలయాలను సందర్శించి, ఇంటి పన్నుల వసూలు ప్రక్రియపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్ల శాతం వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. ఇంటి పన్నులను నగదు రూపంలో కాకుండా ఫోన్ పే, యుపిఐ వంటి డిజిటల్ విధానాల ద్వారా మాత్రమే పన్ను వసూళ్ల చేపట్టాలని స్పష్టం చేశారు. డిజిటల్ చెల్లింపుల ద్వారా పారదర్శకత పెరుగుతుందని, ఆదాయ నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుం దని పేర్కొన్నారు. అలాగే పన్ను చెల్లింపుల ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ జి.వి.నారాయణరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ దయాసాగర్, పేరూరు పంచాయతీ కార్యధర్శి రెడ్డి జ్యోతీశ్వరప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల .

తిరుపతి విద్య మార్చి 7 ప్రభాతవార్త. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో గత నెల 18 వతేది నుంచి 20వ తేదీ వరకు జరిగిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి నారాయణమ్మ శనివారం విడుదల చేశారు. టీటీడీ అధికారుల ఆదేశాల మేరకు అటానమస్ హోదాలో 20రోజులలోనే విడుదల చేయడం జరిగిందన్నారు. పరీక్షలలో 90.2 శాతం విద్యార్థినిలు ఉత్తీర్ణతను సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎ విద్యుల్లత, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ జి భద్రమణి, డాక్టర్ సి దివ్యవాణి, ఎగ్జామినేషన్ మెంబెర్స్ జి సుధాకర్ , చంద్రశేఖర్, లక్ష్మయ్య, వినోద్ బాబు (జియో), అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎమరాల్డ్స్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ .

తిరుపతి విద్య మార్చి 7 ప్రభాతవార్త: మిసిత్ భారత్లో భాగంగా కేంద్ర మంత్రిత్వ శాఖ, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ పార్ల మెంట్ 2026 ఉపన్యాస పోటీలలో తిరుపతి ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి టాప్ 10 ఫలితాలలో ఆరు స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరిలో ఎస్ అక్షి త తృతీయ బి కామ్ , టీ . యోగ విష్ణురాజ్‌ప్రమద షేక్ అబ్దుల్ బీసీఏ , రాజ్య భవసర్ తృతీయ బి బి ఏ , సుబాన్ ద్వితీయ బి బి ఎ , కే . రమ్య తృతీయ బి .ఎస్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు డాక్టర్ గిరిధర్ ,విశ్వనాథలు అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభ చాటి తిరుపతి జిల్లారు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షచారు. ఉపసంచాలకులు మునిరత్నం, ప్రిన్సిపాల్ జాఫర్ వల్లి, భాను కిరణ్, గురవయ్య, భాను చందం పాల్గొన్నారు.

అన్ని రంగాలలో మహిళలు ముందంజ .

తిరుపతి విద్య మార్చి 7 ప్రభాతవార్త. స్థానిక బైరాగి పట్టెడలోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ లో శనివారం పాఠశాల ఆవరణలో టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మొత్తం 31 మంది మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అత్యంత ఘనంగా సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి పరంధామనాయుడు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని, అలాగే శాస్త్ర సాంకేతి రంగాలలో కూడా మహిళలు ముందున్నారని, మహిళలే చైతన్యానికి పునాది అని, విద్యా వికాసానికి నాంది అని, మహిళలను అందరూ గౌరవించాలని, వారికి చేయూతనందించి మరింత ముందుకు నడిపించడానికి అందరూ ప్రయత్నం చేయాలని, ముఖ్యంగా బాలికలు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. కుటుంబం బాగుండాలంటే మహిళల పాత్ర చాలా ఉందని, మహిళల సేవలకు వెలకట్టలేమని తెలియజేస్తూ మహిళా టీచర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి మునయ్య వితరణ చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాలలో ప్లాస్టిక్ సేకరణ స్వచ్ఛ అవగాహన కార్యక్రమం.

తిరుపతి విద్య మార్చి 7 ప్రభాతవార్త. శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దివ్యారామంలో సామూహిక ప్లాస్టిక్ సేకరణ స్వచ్ఛ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.సత్యనారాయణ తెలిపారు. ఏకో సేవియర్స్ అఫ్ తిరుపతి , రోటరీ క్లబ్ వారి సారథ్యంలో తిరుపతి లోని దివ్యారామాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలనే సత్సంకల్పంతో ప్లాస్టిక్ సేకరణ , స్వచ్ఛ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మహత్తర కార్యక్రమంలో ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.డి .సుధాకర్ తమ కళాశాలలోని ఎన్ ఎస్ ఎస్ బృందంతో వచ్చి దివ్యారామంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత గురించి అందరికీ చక్కని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమాన్ని. ముందుండి నడిపించిన ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి.సులోచన రాణి, డా.డి .సుధాకర్ లను, ఇంతటి మహత్తర కార్యక్రమానికి సారథ్యం వహించిన ఏకో సేవియర్స్ సంస్థ , రోటరీ క్లబ్ సభ్యులను, ప్రధాన భూమిక పోషించిన తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

జాతీయ సంస్కృత వర్శిటీ లో ఘనంగా శివజయంతి.



తిరుపతి విద్య, మార్చి 7 ప్రభాతవార్త. జాతీయ సంస్కృత వర్శిటీలో శనివారం ఘనంగా శివ జయంతి మహోత్సవాన్ని వర్సిటీ లో నిర్వహించడం జరిగినది. వర్శిటీ లోని భారతమాత విగ్రహం నుండి ఇండోర్ వరకు శోభాయాత్ర నిర్వహించి దేశభక్తిని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమాన్ ఆశీస భారతవంశీ సుప్రసిద్ధ చత్రపతి శివాజీ ఇతిహాస ఉపస్థాపకులు, మహారాష్ట్ర, శ్రీమాన్ వెంకట సోమాజి ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర సంఘ అధ్యక్షులు, మహారాష్ట్ర విధాన పరిషత్తు ఉపసభాపతి శ్రీమతి నీలం గోన్హే విచ్చేసి చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క ఔన్నత్యాన్ని వివరించడం జరిగినది. ముఖ్య అతిథి సుప్రసిద్ధ శివాజీ మహారాజ్ చరిత్ర ఉపస్థాపకులు, ఇతిహాసకులు ఆశీస భారత వంశీ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క పౌరుషాన్ని, ఆయన దేశభక్తిని ప్రతి ఒక్కరు కలిగి దేశ సేవ కొరకు, భారత జాతి సంరక్షణ కొరకు ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గౌరవాతిథి మరాఠరాష్ట్ర సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు శ్రీమాన్ వెంకట సోమాజి శివాజీ మహారాజ్ దేశభక్తిని, సామాజిక సేవను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దేశం కొరకు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్ల, అద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ప్రొ. కె. గణపతి భట్, ఫైనాన్స్ ఆఫీసర్ , ఎడ్యుకేషన్ విభాగం అధ్యక్షులు ప్రొ. రాధాగోవింద త్రిపాఠి, కార్యక్రమ సంయోజకులు డా. మనోజ్ షిండే, సభాసంచాలకులు డా. చారుశీల , వర్శిటీ లోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా విద్యార్థినులకు మెన్‌స్ట్రుయల్ లీవ్ అమలు చేయాలి.ఎస్ఎఫ్ఐ



తిరుపతి విద్య మార్చి 7 ప్రభాతవార్త. ఎస్వీయూలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, వర్సిటీలో చదువుతున్న ప్రతి మహిళా విద్యార్థినికి ప్రతి నెల మెన్‌స్ట్రుయల్ లీవ్ అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శనివారం రెక్టార్ అప్పారావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు పవిత్ర మాట్లాడుతూ, రాబోయే బడ్జెట్‌లో మహిళా విద్యార్థినుల కోసం సానిటరీ న్యాప్కిన్స్, అవగాహన కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళా విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పౌష్టికాహారం , మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం మహిళా విద్యార్థినులకు ప్రతినెల మూడు రోజుల పాటు మెన్‌స్ట్రుయల్ లీవ్ కల్పించే విధానాన్ని వర్సిటీలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రతి విభాగంలో విద్యార్థులతో కలిసి యాంటీరాగింగ్ కమిటీలను

కెనరా బ్యాంక్ Canara Bank Together we can — చిత్తూరు -2 శాఖ, చిత్తూరు

రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు తేది: 02.03.2026

1) రుణగ్రహీత: డి.రేవతి భర్త డి.శేషారెడ్డి, 26-9/1, శ్రీనివాసనగర్, కజూరు, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్- 517001

2) గ్యారంటూరు: శ్రీ డి.శేషారెడ్డి, తండ్రి లేట్ డి.నాగిరెడ్డి, 26-9/1, శ్రీనివాసనగర్, కజూరు, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్- 517001

అయ్యా/ అమ్మా !

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002 సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మా కెనరాబ్యాంక్, చిత్తూరు-2 శాఖ, నుండి మీరు డి.రేవతి & డి.శేషారెడ్డి గార్లు కాలానుగుణంగా పొందిన లోన్స్/ రుణసౌకర్యాల వివరములు

రుణ స్వభావం	మంజూరు చేసిన రుణం మొత్తం	ఖాతా నెంబరు	02.03.2026 తేది నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు(2% పీనల్ వడ్డీతో సహా.
Mortgge Loan	రూ.10,00,000/-	31709830000039	రూ.2,07,475.49	13.75%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసు షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో విఫలమైనందున బ్యాంకు సదరు ఋణాన్ని తేది:28.02.2026 నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఏగా) వర్గీకరించినది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.2,07,475.49 పై (రెండు లక్షల ఏడు వేల నాలుగు వందల డెబ్బై ఐదు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే)లను + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసును జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. అంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించ కుండా మీరు నిరోధింప బడుచున్నారు. సదరు చట్టం మరియు / లేదా అమలులో వున్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కులకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించు కోవడానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరని సూచించడమైనది. మా శాఖ రికార్డులలో అందుబాటులో వున్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగినది.

షెడ్యూలు: తనఖాలో వున్న ఆస్తి యొక్క వివరములు దిగువ తెలుపబడమైనది. చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్ జిల్లా, చిత్తూరు టౌన్, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ నెం.64 ఇరువారం గ్రామలెక్కదాఖలా కజూరు - చిత్తూరు సర్వేనెం.160/2లో 1.22 ఎకరాలు గల స్థలం డి.నెం.26-9/1 గల బిల్డింగ్. కొలతలు: తూర్పు - పడమర: ఉత్తరం వైపు: 45.5అ.(13.832 మీ.) దక్షిణం వైపు 50అ.(15.20 మీ.) ఉత్తరం నుండి దక్షిణం: 40అ. (12.160 మీ.) వెరశి 1910 చ.అ. లేదా 212 2/9 చ.గ. హద్దులు: తూర్పు: వీధి, పడమర: సర్వేనెం.160-1లోని భూమి, ఉత్తరం: కె.హబీబుల్లా ఖాన్ స్థలం, దక్షిణం: కె.ఎస్.శ్రీనివాస పిళ్లై స్థలం. **టైటిల్ హోల్డరు పేరు: డి.రేవతి**

స్థలం : చిత్తూరు
తేది: : 02.03.2026

సం॥ అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank Together we can — కుప్పం గాంధీ సర్కిల్ శాఖ, కుప్పం

రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు తేది: 02.03.2026

1) రుణగ్రహీత: శ్రీ ఎన్.దీప తండ్రి నారాయణప్ప, 1-65, గుడుపల్లి, కుప్పం, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ - 517425

2) సహరుణగ్రహీత: శ్రీ ఎం.గాయత్రిదేవి తండ్రి వి.ఆర్.మంజునాథ్, 1-65, గాంధీ నగర్, గుడుపల్లి, కుప్పం, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్- 517425

అయ్యా/ అమ్మా !

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002 సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మా కెనరాబ్యాంక్, కుప్పం గాంధీ సర్కిల్ శాఖ, కుప్పం నుండి మీరు శ్రీ ఎస్.దీప & శ్రీ ఎం.గాయత్రి దేవి గార్లు కాలానుగుణంగా పొందిన లోన్స్/ రుణసౌకర్యాల వివరములు

రుణ స్వభావం	మంజూరు చేసిన రుణం మొత్తం	ఖాతా నెంబరు	02.03.2026 తేది నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు(2% పీనల్ వడ్డీతో సహా.
Housing Loan	రూ.30,00,000/-	160000096738	రూ.29,81,467.76	10.95%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసు షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో విఫలమైనందున బ్యాంకు సదరు ఋణాన్ని తేది:28.02.2026 నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఏగా) వర్గీకరించినది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.29,81,467.76 పై (ఇరవై తొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే)లను + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసును జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. అంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించ కుండా మీరు నిరోధింప బడుచున్నారు. సదరు చట్టం మరియు / లేదా అమలులో వున్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కులకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించు కోవడానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరని సూచించడమైనది. మా శాఖ రికార్డులలో అందుబాటులో వున్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగినది.

షెడ్యూలు: తనఖాలో వున్న ఆస్తి యొక్క వివరములు దిగువ తెలుపబడమైనది. చిత్తూరు జిల్లా, కుప్పం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం మండలం, కుప్పం గ్రామ పంచాయతీ, 129 చిన్నకురబలపల్లి రెవిన్యూ గ్రామం, సర్వేనెం.81/7, 1వ వార్డు, డి.నెం.1-125కు సమీపంలోని ఖాళీ స్థలం. స్థలం కొలతలు:తూర్పు నుండి పడమర: 21అ. (6.40మీ.) ఉత్తరం నుండి దక్షిణం: 45అ. (13.71మీ.) వెరశి 945 చ.అ. లేదా 105 చ.గ. హద్దులు: తూర్పు: సేలం గోవింద యొక్క ఖాళీ స్థలం, పడమర: పెద్దబ్బయ్య ఇల్లు, ఉత్తరం: రైల్వే వెంకటేశ్ ఇల్లు, దక్షిణం: గుండ్లనాయనపల్లికి వెళ్ళు రోడ్డు
టైటిల్ హోల్డరు పేరు: ఎస్.దీప.

స్థలం : కుప్పం
తేది: : 02.03.2026

సం॥ అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్

పోలీస్ స్టేషన్‌కు 10వ తరగతి ప్రశ్నా పత్రాలు

నాయుడుపేట, మార్చి 7 ప్రభాతవార్త: 2026 సంవత్సరంకు సంబంధించిన 10వ తరగతి పరీక్షలు ప్రారంభించడం జరుగుతుందని నాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి కె.మాధవి కళ్యాణి లత, ఎంఈఓ 2 మునిరత్నం తెలిపారు. శనివారం నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌కి పదవ తరగతి పరీక్ష పత్రాలను చీఫ్‌లు, డిపార్ట్మెంట్ అధికారులు తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయుడుపేట పట్టణంలోని జెడ్పి బాయ్స్ హై స్కూల్, జెడ్పి గర్ల్స్ హై స్కూల్, ఎల్ ఏ సాగరం ప్రభుత్వ పాఠశాలలో నారాయణ స్కూలు, విశ్వ భారతి, సెంట్ మేరీస్, నవోదయ, 7 సెంటర్లో పరీక్షలను కట్టుదిట్టమైన ఏర్పాట్లతో నిర్వహించబడతాయని అధికారులు తెలియజేశారు.

సూళ్ళూరుపేట డివిజన్

14వ తేదీన ఉచిత వైద్య శిబిరం

బాలాయపల్లి, మార్చి 7 ప్రభాతవార్త : ఈ నెల 14 న ఉదయము 8 నుంచి 3 గంటల వరకు తిరుపతి జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం మహాత్మా జ్యోతిబా పూలే బాలుర బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, వెంకటగిరిలో జరుగుతుందని ఐ.ఈ.ఆర్.టి. టీచర్ శోభ తెలిపారు. అర్హత, అవసరత కలిగిన దివ్యాంగులను పరీక్షించి సహాయ పరికరముల కొరకు ఎంపిక చేసేందుకు ప్రత్యేక గుర్తింపు శిబిరములను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. చేతి కర్రలు, వాకర్లు, మూడు కాళ్ళ చేతి కర్రలు, నాలుగు కాళ్ళ చేతి కర్రలు, చెవి వెనుక ధరించే వినికిడి 7 బ్యాటరీ ట్రై సైకిల్, కృత్రిమ అవయవములు ఇంకా పలు ఉపకరణముల కొరకు గుర్తింపు శిబిరము ఇస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగుల శిబిరమునకు యూడీఐడి కార్డు, ఆధార్ కార్డు, సదరం వైద్య ధృవీకరణ పత్రము, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రము, ఫోటోలు, మొబైల్ నెంబర్ 2 కాపీలు జిరాక్స్ తీసుకురావలెను చెప్పారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన కమాండెంట్

వెంకటగిరి, మార్చి 7 ప్రభాతవార్త : 9వ బెటాలియన్ క్యాంపు నందు కమాండెంట్ ఈఎస్ఎస్ సాయిప్రసాద్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. టూ వీలర్ పార్కింగ్ స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ యొక్క టూ వీలర్ పార్కింగ్ స్టాండు అధికారులు, సిబ్బంది కోపరేటివ్ డైరెక్టర్లు సహకారంతో నిర్మించడం జరిగిందన్నారు అందరి సహాయ సహకారాలతో బెటాలియన్లు అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి విజయ్ ఆనంద్, అసిస్టెంట్ కమాండెంట్ ఆనంద్ కన్నా,అసిస్టెంట్ కమాండెంట్ రామకృష్ణ, ఆర్ఐలు గోవిందరాజులు, శివయ్య, వెంకటేశ్వరరావు, రాజశేఖర్, రవితేజ,దూర్వాసులు, ఆర్ఎస్ఐ జిఎన్ఎస్‌సి బోస్ సురేష్‌కుమార్ మురళీకృష్ణ, దిలీప్ కుమార్, తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ నగర్‌లో కార్డెన్‌సెర్చ్ నిర్వహించిన డిఎస్పి

నాయుడుపేట, మార్చి 7 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా ఎస్పీ కఠిన ఆదేశాల మేరకు ఈగల్ టీమ్ సహాయంతో పాటు, జిల్లా వ్యాప్తంగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయాలను సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో పూర్తి స్థాయిలో, కట్టుదిట్టమైన నిఘా, చర్యలు చేపడుతున్నామని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు స్పష్టంగా వివరించారు. ఈ ప్రణాళికలో భాగంగా, నాయుడుపేట పట్టణం కేంద్రంగా గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ, ఎన్ఎస్ఆర్ కాలనీ రైల్వే గేటు అవతల ఉన్న రెండు కీలక ప్రాంతాలలో డివిజన్ పరిధిలోని పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందితో కలిసి అకస్మికంగా ఇంటింటి తనిఖీలు నిర్వహించారు. ఈ సమగ్ర తనిఖీలను కార్డెన్‌సెర్చ్ పేరుతో నిర్వహించి, కాలనీలో అనుమానాస్పద కార్యకలాపాలకు ఎటువంటి తావు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. సీఐలు సీ వెంకటేశ్వర్, సంఘమేశ్వర్ రావులతో పాటు డివిజన్ పరిధిలోని సమర్థులైన ఎస్ఐలు శ్రీకాంత్, ఆదిలక్ష్మి, బ్రహ్మనాయుడు, జీవీ చౌదరి, అజయ్ కుమార్‌లు, అదనంగా ఏఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది బృందాలుగా విడిపోయి, రెండు ప్రాంతాల్లో గల్లిగల్లీ తిరిగి, ప్రతి ఇంట్లోనూ ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి, డ్రోన్ కెమెరాలను సైతం ఉపయోగించి ఎన్ఎస్ఆర్ కాలనీలోని రెండు ప్రాంతాలను ఆకాశం నుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా, డీఎస్పీ చెంచుబాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఆర్ కాలనీ గతంలో గంజాయి విక్రయాలకు కేంద్రంగా ఒక దురదృష్టకరమైన పేరు తెచ్చుకుందని, ఈ చెడ్డ పేరును పూర్తిగా తొలగించుకునేందుకు కాలనీ వాసులంతా ఐక్యమత్యంతో ముందుకు రావాలని సూచించారు. అటువంటి అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా పెట్టి, ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని ఉపేక్షించబోమని, వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సైతం ఏ మాత్రం వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

నిజాయితీకి నిదర్శనంగా పాఠశాల విద్యార్థినులు

- అభినందించిన ఎస్పి సుబ్బరాయుడు

వెంకటగిరి, మార్చి 7 ప్రభాతవార్త: రోడ్డుపై దొరికిన సుమారు 6 లక్షల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణం మరియు నగదును పోలీసుల ద్వారా పోగొట్టుకున్న బాధితులకు చేర్చిన విద్యార్థి ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు. చిన్న వయసులోనే గొప్ప నిజాయితీని చాటిన విద్యార్థినులను అభినందించి ప్రశంసాపత్రాలు, పుస్తకాలు, నగదు బహుమతి అందజేసిన జిల్లా అందజేశారు. వెంకటగిరి జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థినులు గురువారం సాయంత్రం పాఠశాల ముగిసిన అనంతరం వెంకటగిరి ఎస్‌బీఐ బ్యాంకు వద్ద మన్నవరం బస్సు కోసం నిరీక్షిస్తున్న సమయంలో కొత్తపల్లి గుంటకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు బి. గురుప్రియ, బి. గీతిక, ఎం. గీతిక, 6వ తరగతి విద్యార్థిని పద్మజ, 7వ తరగతి విద్యార్థిని హేమలతలకు ఒక పర్సు కనిపించింది. ఆ పర్సులో బంగారు ఆభరణాలు, నగదు మరియు ఆధార్ వంటి గుర్తింపు పత్రాలు ఉండటాన్ని గమనించిన విద్యార్థినులు వెంటనే ఆ పర్సును వెంకటగిరి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. అనంతరం పోలీసుల ద్వారా బాధితులను గుర్తించి ఆ ఆభరణాలు, నగదును వారికి అందజేశారు. చిన్న వయసులోనే విద్యార్థినులు చూపిన నిజాయితీ ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. వారి నిజాయితీ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు: ఏవో

బాలాయపల్లి, మార్చి 7 ప్రభాతవార్త: మండలంలో 5 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వ్యవసాయశాఖ అధికారిణి విజయలక్ష్మి తెలిపారు. జయంపు, పిగిలాం, బాలాయపల్లి, కాట్రగుంట, పెరిమిడి గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులు ధాన్యం అమ్ముకోవచ్చు. దళారులు నమ్మి మోసపోవద్దు అని సూచించారు.

డిఇఓ అధికారాలు కుదించడం పద్ధతి కాదు

- రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి

చిత్తూరుహెల్త్, మార్చి 7 ప్రభాతవార్త: టెన్త్ పరీక్షల నిర్వహణలో జిల్లా విద్యాశాఖ అధికారి అధికారాలను కుదించడం తగదని రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి ఓ ప్రకటనలో ఆక్షేపించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సారి టెన్త్ పరీక్షల నిర్వహణను రాష్ట్ర విద్యాశాఖ అధికారాలు తీసుకోవడంతో పరీక్షలు సజావుగా సాగుతుందన్న గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. పరీక్షల విధుల కేటాయింపు ఆటోమేషన్ విధానం వల్ల అత్యధికులు జూనియర్లకు రావడం, దూర ప్రాంతాలకు విధులు కేటాయించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి ప్రయోగాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం అభ్యంతకరమన్నారు. టెన్త్ పరీక్షల ఏర్పాట్ల విషయంలో విద్యాశాఖ యంత్రాగం, చీఫ్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దీని ప్రభావం టెన్త్ పరీక్షలపై పడకుండా నివారించాలని ఆయన డిమాండ్ చేశారు.

సేవానిరతుల మహిళలకు నీరాజనం

తిరుపతి,మార్చి 7ప్రభాతవార్త:మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో శనివారం సేవా,ఆధ్యాత్మిక చింతనకలిగిన మహిళలకు సన్మానం చేశారు. ప్రతిశనివారం ఆధ్యాత్మిక భావంతో మెలగుతున్న నగర సంకీర్తనలో పాల్గొంటున్న 20 మంది మహిళలను బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సత్కరించారు. మహిళలకు నూతన వస్త్రాలు అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ, స్త్రీ లేనిదే మానవ సమాజం అసంపూర్ణం. ప్రకృతి ఎంత గొప్పదో స్త్రీ కూడా అంతే గొప్పది. ఆమె కుటుంబానికి, సమాజానికి అపారమైన సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు, భజన మండలి సభ్యులు కమలమ్మ, బుజ్జమ్మ సిద్ధమ్మ, పార్వతి, శారద, కళ్యాణి, జయ కుమారి, జయమ్మ, అరుణ, సుశీల, లక్ష్మి ్మ, బిజెపి నాయకులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎల్.కృష్ణయ్య,మిట్టపల్లి బ్రహ్మానందం, భక్తులు పాల్గొన్నారు.

లైన్‌మన్ దివస్ వేడుకల్లో ...

ఎస్పీడిసిఎల్ సిబ్బందికి ప్రతిష్టాత్మక అవార్డులు

తిరుపతి,మార్చి 7ప్రభాతవార్త: కేంద్ర విద్యుత్ అథారిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లైన్‌మెన్ దివాస్ కార్యక్రమంలో ఎస్పీడిసిఎల్ తిరుపతి కార్పొరేట్ సంస్థ సిబ్బంది ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. దేశరాజధాని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆంధ్రప్రదేశ్ దక్షి ణ విద్యుత్ పంపిణీ సంస్థ సిబ్బందికి ప్రతిష్టాత్మక అవార్డులను అందజేశారు. రేణిగుంట సబ్ డివిజన్ కు చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వుయ్యాల రమేష్ బాబుకి బెస్ట్ సీనియర్ లెవల్ అఫీషియల్/సూపర్‌వైజర్ అవార్డు లభించింది. సంస్థకు చెందిన ముగ్గురు లైన్ మెన్‌లు తమ అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ఎస్. నాగరాజ శేఖర్, లైన్ మెన్ - ఆపరేషన్ డివిజన్ ధోన్,.చి. వెంకట వీరా రెడ్డి, లైన్ మెన్ - గొల్లాపురం / హిందూపురం రూరల్స్, ఎ. మల్లికార్జున రావు, లైన్ మెన్ - లెగుంటపాడు డిస్ట్రిబ్యూషన్ / ఇనమడుగు సెక్షన్, కోవూరు డివిజన్ విద్యుత్ సరఫరాను నిరంతరం సురక్షి తంగా,నాణ్యతతో అందించడంలో లైన్ మెన్‌లు కీలక పాత్ర పోషిస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న అధికారులను, లైన్ మెన్‌లను సంస్థ అధికారులు, సిబ్బంది అభినందించారు.

మహిళా అభివృద్ధే...సమాజ అభివృద్ధి

పుత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త : ఒక మహిళ చదువుకుంటే ఆమె కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పుత్తూరు అడిషనల్ సివిల్ జడ్జి కె.రమ్య సాయి అన్నారు. కాలేజీలో శనివారం మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళాభివృద్దే...సమాజాభివృద్ధి అన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ నేటి సమాజంలో వైద్యం, రాజకీయాలు, క్రీడలు తదితర అన్ని రంగాల్లో మహిళలు విశేషంగా రాణిస్తున్నారని తెలిపారు. అనంతరం డిగ్రీ కాలేజీలోని మహిళా అధ్యాపకులను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అలాగే పది మంది ఉత్తమ విద్యార్థుల మాతృమూర్తులకు ఎకనామిక్స్ విభాగం అధ్యక్షుడు టి.నరసింహులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత సెల్ కన్వీనర్ డాక్టర్ కె.శ్రీదేవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మన్యం నరసింహులు, అధ్యాపకులు డాక్టర్ పి.సుజన, డాక్టర్ సి.వెంకటకృష్ణయ్య, డాక్టర్ఎ.దేవకి, డాక్టర్పి.హరిబాబులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

తిరుపతి కలెక్టరేట్, మార్చి 7 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎస్‌టియు తిరుపతి నగరశాఖ ఘనంగా సన్మానించడం జరిగింది. ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో, పూజించబడతారో ఆ ప్రదేశం సస్యశ్యామలంగా ఉంటుంది అన్నారు. నేడు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించడం స్త్రీ శక్తికి నిదర్శనం అన్నారు. అదే విధంగా ఎస్ టి యు రాష్ట్ర మహిళా కన్వీనర్ రేణుక దేవి మాట్లాడుతూ ప్రతి స్త్రీ వెనుక పురుషుడు ఉంటాడు అన్నది అక్షర సత్యం అన్నారు ఈ కార్యక్రమం లో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణమ నాయుడు, ఎస్టీయు రాష్ట్ర మహిళా కన్వీనర్ రేణుక దేవి, అసోసియేట్ ప్రెసిడెంట్ మురళి కృష్ణ, ఎస్ టి యు తిరుపతి అర్బన్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి మనోహర్, ఆర్థిక కార్యదర్శి వాసు, జిల్లా నాయకులు జగన్నాధం, గిరి,ముని రత్నం, శ్రీనివాసులు, మహిళా ఉపాధ్యాయులు మేరీ, హిమ బిందు, గాయత్రి, దృతి, రమ్య, సౌజన్య, ప్రియాంక, అమ్ములు, భారతి, హేమలత,రేణుక, భారతి,తదితరులు పాల్గొన్నారు.

పరశురామేశ్వరాలయంలో బాలాలయం

ఏర్పేడు,మార్చి 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం గుడిమల్లం ఆలయంలో నిర్వహించే కుంబాభిషేకానికి సంబంధించి ఆలయ మరమ్మత్తులు యుద్ద ప్రాతిపదికపై నిర్వహిస్తున్నందువల్ల ఇక్కడ బాలాలయం ఏర్పాటు చేసారు. వేదపండితులు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం శనివారం బాలాలయం పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి ఆలయంలో సందడి చోటు చేసుకుంది. ఓ వైపు పాలకులు,మరోవైపు అధికారులు, భక్తులు, గ్రామస్తులు హాజరు కాగా బాలాయంను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు పూజా సామగ్రిని ధర్మకర్తల మండలి చైర్మెన్ బత్తల గిరినాయుడు దంపతులు అందించారు. ఆలయ ఇఒ రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో అర్చకులు వంశీకృష్ణశర్మ పలువురు వేదపండితులు హాజరయ్యారు. ఉదయం మొదట విఘ్నేశ్వర పూజలతో బలాలయం ఏర్పాటు చేసారు. కలశస్థాపన గావించారు. హోమాలు , కలశ స్థాపన గావించారు. తరువాత హోమాలు నిర్వహించారు. పూర్ణాహుతి నిర్వహించారు.అలాగే మధ్యాహ్నం నుంచి వాస్తుశాంతి, అంకుర్పారణ, రక్షాబంధం, అగ్ని ప్రతిష్ట యాగశాల, మొదటి కాల పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సభ్యులు రాజకుమార్‌నాయుడు,అరుణ,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ వజ్రప్రహార్ మెగా కార్డన్ డే

శ్రీకాళహస్తి రూరల్,మార్చి 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం చల్లపాళెం గ్రామంలో డివిజన్ పోలీసులు అపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా శనివారం వేకువ జామున మెగా కార్డన్ దేను నిర్వహించారు. డివైయస్‌పి నరసింహ మూర్తి పర్యవేక్షణలో సిఐలు,ఎస్‌ఐలు వారి సిబ్బంది ఆకస్మిక దాడి జరిపారు. చల్లపాళెం బిసి కాలనీలో మాదక ద్రవ్యాల వినియోగం, ఆక్రమ రవాణా సంబంధిత నేరాలకు సంబంధించి ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు డివైయస్‌పి మీడియా సమావేశంలో తెలిపారు. జిల్లా ఎస్‌పి ఆదేశాలతో తాను సిఐలు ఇబ్రహీం(శ్రీకాళహస్తి రూరల్) తిమ్మయ్య(బుచ్చినాయుడు కండ్రిగ)శ్రీకాళహస్తి సబ్ డివిజన్‌లోని 8 మంది ఎస్‌ఐలు, 55 మంది సిబ్బందితో కలిసి మెగా దాడులను నిర్వహించినట్లు వివరించారు. ఈ ఆపరేషన్‌లో 300 మందిని, 235 వాహనాలను పరిశీలించినట్లు వివరించారు. ఇందులో సరైన పత్రాలు లేకుండా 33 వాహనాలు గుర్తించినట్లు వివరించారు. 29 ద్విచక్రవాహనాలు, 4 ఆటోలను సీజ్ చేసామన్నారు.

స్విమ్స్‌లో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం

తిరుపతి హెల్త్, మార్చి 7 ప్రభాతవార్త: శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఎండోక్రైనాలజీ, బయోకెమిస్ట్రీ, ఫార్మాకాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శ్రీ పద్మావతి ఆడిటోరియంలో నిరంతర వైద్య విద్యా కార్యక్రమాన్ని (సిఎంఇ) నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ ఈ సిఎంఇ ద్వారా వైద్య విద్యార్థులు వారి యొక్క నైపుణ్యాలను, మెరుగైన చికిత్స అందించడంలో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. అనంతరం ప్యానల్ చర్చలో నవజాత శిశువుల స్క్రీనింగ్ మల్టీ డిసిప్లినరీ అప్రోచ్ అనే అంశంపై డిపార్ట్మెంట్ ఆఫ్ బయో కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ అపర్ణ ఆర్. బిట్లా మోడరేటర్‌గా, ప్యానలిస్టులుగా పిడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ పునీత్ పాటక్, బయోకెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కుసుమ కుమారి, ఎండోక్రైనాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గాయత్రి, ఫార్మాకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర కుమార్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డీన్, ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డాక్టర్ అలోక్ సచన్, రిజిస్ట్రార్, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ అపర్ణ ఆర్ బిట్లా, ఫార్మాకాలజీ విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వర రావు, ఎండోక్రైనాలజీ, బయోకెమిస్ట్రీ, ఫార్మకాలజీ, పిడియాట్రిక్స్ విభాగాల వైద్యులు, ఎం.బి.బి.ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

రమేష్ బాబుకు అత్యుత్తమ అవార్డు

రేణిగుంట, మార్చి 7 ప్రభాతవార్త: ఏపీఎస్పీడీసీఎల్ రేణిగుంట సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉయ్యాల రమేష్ బాబుకు కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఇండియన్ హ్యాబిటెడ్ సెంటర్ నిర్వహించిన లైన్మెన్ దివస్ 2026 నందు బెస్ట్ సీనియర్ లెవెల్ అఫీషియల్ సూపర్వైజర్ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ దక్షి ణ విద్యుత్తు పంపిణీ సంస్థ ఏపీఎస్పీడీసీఎల్ సిబ్బంది పలువురు అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. విద్యుత్ సరఫరాను నిరంతరం సురక్షి తంగా నాణ్యతతో అందించడంలో విద్యుత్ శాఖ సిబ్బంది చేస్తున్న సేవలకు గాను ఈ అవార్డులు లభించాయి. అవార్డు అందుకున్న రమేష్ బాబును రేణిగుంట సబ్ డివిజన్ విద్యుత్ వినియోగదారులు, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆర్గనైజర్లు, రూరల్ ఏఈ మల్లికార్జున్, అర్బన్ ఏ ఈ పుణ్యకోటి, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు, విద్యుత్ సిబ్బంది అభినందించారు..

శివయ్య సేవలో సినీనటి పూజలు

శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో శనివారం సినీ నటి మీనాక్షి చౌదరి కుటుంబ సభ్యులతో హాజరై పూజలు జరిపించు కున్నారు. ఆమెకు బిజెపి రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కోలా ఆనంద్ సూచనలతో బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారుల సూచనలతో ఎపిఆర్ఓ రవి వేదపండితులతో స్వాగతం పలికారు.ఆలయంలో నిర్వహించే మహిమాన్విత పూజలను జరిపించుకున్న వారికి అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.ఆలయంలోని మృత్యుంజయ ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. చందు, బిజెపి నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు.

ఉగాది పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయుడు

పాకాల, మార్చి 7 ప్రభాతవార్త: శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కారాలు గబ్బిట దుర్గాప్రసాద్, ప్రభావతిల పేరు మీద కృష్ణా జిల్లా ఉయ్యూరులో ప్రతి ఏటా నిర్వహించే ఉగాది పురస్కారాలకు పాకాల మండలం దామలచెరువు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రముఖ పద్యకవి అభినవ వేమన, శతకరత్న బిరుదాంకితులు పత్తిపాటి రమేష్ నాయుడుని ఎంపిక చేయడం పట్ల మండల విద్యాశాఖాధికారులు బాబ్జి, లింగయ్యలు హర్షం వ్యక్తం చేశారు. మార్చి 15వ తేదీ కృష్ణాజిల్లా ఉయ్యూరులో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారం ప్రదానం చేస్తారు. పత్తిపాటి రమేష్ నాయుడు ఇప్పటికే 11 పుస్తకాలు ముద్రించి ఉచితంగా మొత్తం 17 వేల కాపీలు అందజేశారు. ఆట వెలది పద్యాలు సుమారు 2000 పైగా రచించారు. పత్తిపాటికి ఉగాది పురస్కారం ప్రకటించడం పట్ల పలువురు హర్షం

మొబైల్ బ్యాంకింగ్ సేవలకు అంతరాయం

వాకాడు, మార్చి 7 ప్రభాతవార్త : సాంకతిక నిర్వహణంతో నేడు మొబైల్ బ్యాం కింగ్, యుపి ఐ,ఐఎంపి ఎస్, ఏటిఎం, ఇంటర్నెట్ సేవలకు ఆదివారం అంత రాయం ఏర్పడుతుందని, ఏఈ సేవలు అందుబాటులో ఉండవని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అధికారులు తెలిపారు. అందువల్ల బ్యాంక్ ఖాతాదారులు ఈ విషయాలును దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా తమ లావాదేవీల కోసం ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ అంతరాయంకు చింతిస్తూ వున్నామని బ్యాంక్ అధికారులు తెలిపారు.

బాబు జగజీవన్ రామ్ భవన నిర్మాణం చేపట్టాలి

నాయుడుపేట, మార్చి 7 ప్రభాతవార్త : ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీకి ఆనుకొని ఉన్న విన్నమాల కాలవ పోరంబోకు స్థలం సుమారుగా 14 సెంట్లు భూమిలో ఐదు సెంట్లు భూమిని బాబు జగజ్జీవన్ రామ్ భవనం నిర్మించాలని శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందు వాసు కోరారు. గతంలో నెల్లూరు జిల్లాగా ఉన్నప్పుడు కలెక్టర్‌ని జెసిని ఎన్నోసార్లు కలిసి విన్నమాల కాలువ పోరంబోకు స్థలం గురించి మాట్లాడటం జరిగిందని అన్నారు. అప్పటిలో నెల్లూరు జెసి వారికి స్థలం చూపించడం కూడా జరిగిందని అన్నారు. ఈ భూమి దాదాపుగా 60 సంవత్సరాల పాటు మాదిగలమైన మా అన్న ఎన్ ఎస్ ఆర్ నగర్‌లో నివాసం ఉంటున్న కంటేపల్లి సిద్దయ్య ఆ స్థలంలో పంటలు పండిస్తూ రాగి, సజ్జా, మినుముతో పాటు బెండ, వంగ, ఆకుకూర లాంటి తదితర పంటను పండించుకుంటూ ఉండేవాడు అని తెలియ జేశారు. ఆయన చనిపోయిన అనంతరం ఆ భూమి ఖాళీగా ఉండేటప్పటికీ ఆ భూమి ఆనుకునే ఉన్న రిటైర్డ్ ఉద్యోగి గోపాల్‌రెడ్డి మరియు షేక్ బాబుల్ అనే వ్యక్తులు కొంత భూమిని ఆక్రమిస్తే ఆ స్థలం ఆక్రమణ గురికాకుండా ఎమ్మార్పీఎస్ కాపాడుతూ పోరాటం ఇప్పటివరకు చేస్తూ ఉండని అన్నారు.మాకు బాబు జగజీవన్ రామ్ భవన నిర్మాణమే ముఖ్యమని ఎవరికో భూమిని ఇచ్చేందుకు రెవిన్యూ సిద్ధమైతే దానికి కూడా పోరాటం చేసేందుకు మాదిగలు సిద్ధంగా ఉంటారని ఆయన అన్నారు.

నాయుడుపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నాయుడుపేట, మార్చి 7 ప్రభాతవార్త: పట్టణంలోని ఎల్ఏ సాగరం వద్ద భారత మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నాయుడుపేట ఏరియా నాయకులు చంద్రకళ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మహిళల హక్కుల పరిరక్షణకు సమాజం మొత్తం కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంపర్ల మణి, ఎన్.ఎస్. శైలజ, ఓ.బాలాజీ, పి. గోవర్ధనమ్మ తదితరులు పాల్గొని మహిళల సాధికారతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహిళలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: చైర్పర్సన్

వెంకటగిరి, మార్చి 7 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చైర్పర్సన్ నక్క భానుప్రియ తెలిపారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా తొమ్మిదవ బెటాలయంలో నిర్వహించిన మహిళల ఆటలు పోటీల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలు మనోధైర్యంతో సమాజంలో నిలబడాలని తెలిపారు. పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థితికి తీసుకురావాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ సాయి ప్రసాద్, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, పోలీస్ శాఖ అధికారులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు. ఫోటో

ఎమ్మెల్సీని అభినందించిన సీఎం

వెంకటగిరి, మార్చి 7 ప్రభాతవార్త: క్రీడోత్సవాలు 2026లో రాష్ట్ర ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి అత్యధిక పతకాలు సాధించి ప్రత్యేకంగా నిలిచారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆయనను అభినందించారు. ఈ క్రీడోత్సవాల్లో అనేక పోటీల్లో పాల్గొన్న ఆయన, పలు విభాగాల్లో విజేతగా నిలిచి ప్రతిభను చాటుకున్నారు.ముఖ్యంగా క్రికెట్ పోటీల్లో టోర్నమెంట్‌కు తొలి సిక్సర్ కొట్టి, ఆడిన ప్రతి మ్యాచ్‌లో అత్యధిక పరుగులు సాధించారు. ఎమ్మెల్యే క్రీడల పోటీల్లో సభ్యులందరిలో అత్యధిక పథకాలు సాధించినందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తిని ప్రత్యేకంగా అభినందించారు.

సేవా సంఘంలో మహిళలకు పెద్దపీట

వరదయ్యపాలెం, మార్చి 7 ప్రభాతవార్త: సమాజ సేవలో విశిష్ట గుర్తింపు పొందిన మహిళ బొప్పన పద్మావతిను దేవాంగ అభ్యుదయ సేవా సంఘం ఉపాధ్యక్షురాలిగా నియమించినట్టు సంఘం కన్వీనర్ / అధ్యక్షులు గుత్తి త్యాగరాజు ప్రకటించారు. ఎంపీటీసీగా, వైస్ ఎంపీపీగా ప్రజలకు సేవలందిం చిన ఆమె, గ్రామ రాజకీయాల్లో 50 సంవత్సరాలు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన గురురత్నంశెట్టి కుటుంబ కోడలిగా, మాజీ జడ్పీటీసీ వెంకటకృష్ణయ్య భార్యగా, మాజీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ తిలక్ బాబు తల్లిగా సమాజంలో గౌరవం పొందిన మహిళగా నిలిచారు. దేవాంగ అభ్యుదయ సేవా సంఘంలో మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో కోశాధికారిగా డాక్టర్ గుత్తి భాగ్యలక్ష్మి, పృథ్వి, ఈసీ మెంబెర్‌లుగా మన్నె హేమావతి, పులి అపర్ణ, సత్తల ఈశ్వరమ్మలను కూడా రిజిస్ట్రేషన్ కమిటీలో 50 శాతం మహిళలను నియమించినట్లు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, 90 సంవత్సరాల సీనియర్ సిటిజన్ మన్నె ధనమ్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు యన్నం మోహన్ రావు, డివిజనల్ ఇంచార్జి పీవీ రమేష్, కాట్న జయశ్రీ, పవిత్ర, బొప్పన మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జేఏసి తిరుపతి జిల్లా వైస్ చైర్మన్‌గా

భీమినేని మునికృష్ణ నాయుడు ఏకగ్రీవ ఎన్నిక

తిరుపతి కలెక్టరేట్, మార్చి 7 ప్రభాతవార్త : ఏపీజేఏసీ తిరుపతి జిల్లా శాఖ ఎన్నికలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు)పక్షాన తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న భీమినేని మునికృష్ణమనాయుడు ఏపీ జెఎసి తిరుపతి జిల్లా శాఖ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎస్ టి యు రాష్ట్ర మహిళా కన్వీనర్ అయిన రేణుకాదేవి ఏపీ జెఎసి తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది.ఈ సందర్భంగా మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో భాగస్వామ్య సంఘాల సమన్వయంతో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు రాజీ లేని పోరాటం చేస్తానని తెలిపారు.